సాక్షి 24|7

సూర్యాపేట

ఆదివారం 27-8-2017

నేటి వీకెండ్ స్పెషల్‌లో..



'ఎకో' - 7లో దంతుడు

సెల్ఫీ విత్ గణేశా - 8,9లో

మహాశిల్పులు - 10లో

మెట్టకు ప్రాణం

రెండు రోజులపాటు కురిసిన వర్షాలు


- జిల్లాలో సగటు వర్షపాతం 8.86 మిల్లీమీటర్లు
- అత్యధికంగా మఠంపల్లి మండలంలో 60.2 .. అత్యల్పంగా తిరుమలగిరి మండలంలో 5.2 మిల్లీమీటర్ల నమోదు
- ఆనందంలో కర్షకులు



సాక్షి, సూర్యాపేట :

జిల్లాలో రెండు రోజులపాటు కురిసిన వర్షాలు మెట్టపంటలకు ప్రాణంపోశాయి. కొన్ని రోజులుగా వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతన్నలకు ఈ వర్షాలు ఊరటనిచ్చాయి. ముఖ్యంగా పత్తి, పెసర, కంది చేలకుమేలు చేసినట్లు అయింది. శుక్రవారం జిల్లాలో 390.2 మి.మీటర్లు, శనివారం 65 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. శుక్రవారం మఠంపల్లి మండలంలో 60.2 మిల్లీమీటర్లు, నేరేడుచర్లలో 52.6, నడిగూడెంలో 40.4, గరిడేపల్లిలో 39, మునగాలలో 32, పెన్‌పహాడ్‌లో 25, హుజూర్‌నగర్‌లో 20 మి.మీటర్లు కురిసింది. మిగతా మండలాల్లో 10 నుంచి 20 మి.మీటర్ల లోపు వర్షపాతం నమోదైంది. శనివారం

- మిగతా 2లో ▶





సూర్యాపేట : విఘ్నేశ్వరుడికి హారతి ఇస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

గణనాథా.. నమోస్తుతే..!

- ఘనంగా వినాయచవితి పండుగ
- వాడవాడలా కొలువుదీరిన ఆదిదేవుడు
- 'పేట'లో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మంత్రి



సూర్యాపేట : వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఆదిదేవుడైన గణనాథుడు వాడవాడలా కొలువుదీరాడు. జిల్లా వ్యాప్తంగా మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు రెండో రోజైన శనివారం ప్రజలు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వినాయచవితి సందర్భంగా జిల్లా కేంద్రంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బంకమట్టి విగ్రహాలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు.

-తాళ్లగడ్డ(సూర్యాపేట)

- వివరాలు 4లో

శిక్షణ తప్పని సరి

- ట్రైనింగ్ పొందినవారే ప్రైవేట్ స్కూళ్లలో బోధించేందుకు అర్హులు
- ఆదేశాలు జారీ చేసిన కేంద్రప్రభుత్వం
- 2019 మార్చి వరకు గడువు
- జిల్లాలోని ప్రైవేట్ టీచర్లలో గుబులు



నాగారం(తుంగతుర్తి) : ఎన్నో ఏళ్లుగా బోధనే వృత్తిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం గుబులు పుట్టిస్తోంది. 2019 మార్చి నాటికి ప్రైవేట్ పాఠశాలల్లో బీఈడీ, డీఈడీ అర్హతగల ఉపాధ్యాయులను నియమించి బోధన చేపట్టాలని కేంద్రం.. రాష్ట్రాలను ఆదేశించింది. దీంతో జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల్లో కలవరం మొదలైంది. జిల్లాలోని కాన్వెంట్ స్కూళ్లలో

- మిగతా 2లో ▶

నల్లగొండలోనూ

గుర్మీత్ సింగ్ సౌధ

- చిట్యాల మండలం వెలిమినేడులో బాబా గుర్మీత్ రామ్ రహీం సింగ్ ఆస్తులు
- 56 ఎకరాల్లో 2007లోనే ఏర్పాటు
- ఆయన సినిమాలు స్థానిక థియేటర్‌లో ఉచితంగా ప్రదర్శన
- స్థానికులను అప్పట్లో హరియాణాకు తీసుకెళ్లిన బాబా అనుచరులు

హరియాణాకు చెందిన ఆధ్యాత్మిక బాబా డేరా సచ్ఛ సౌధ వ్యవస్థాపకుడు గుర్మీత్ రామ్ రహీం సింగ్ ఆస్తులు నల్లగొండ జిల్లాలో ఉన్నాయి. చిట్యాల మండలం వెలిమినేడు శివారులో జాతీయ రహదారి పక్కన 56 ఎకరాలలో డేరా సచ్ఛ సౌధను ఏర్పాటు చేశారు. రేప్‌కేసులో దోషిగా తేలిన నేపథ్యంలో ఇక్కడి ఆయన ఆస్తుల విషయం చర్చనీయాంశమైంది.

- చిట్యాల

- వివరాలు మెయిన్‌లో

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చివ్వెంల (సూర్యాపేట) :

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. ప్రతినెల మూడో శనివారంలో భాగంగా చివ్వెంల మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థాయి సదరం క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు వివిధ మండలాల నుంచి దాదాపు 400 మందికిపైగా వికలాంగులు, వృద్ధులు తరలి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని డీఆర్‌డీఏ పీడీ ఎస్.కిరణ్‌కుమార్ పర్యవేక్షించి మాట్లాడారు. సంబంధిత వైద్య పరీక్షల అనంతరం వారి వైకల్య శాతాన్ని బట్టి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, రమేష్ కుమార్, రమేష్ నాయక్, శిరీష, సిబ్బంది వెంకట్‌రెడ్డి, మల్లేష్, వెంకన్న, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిర్ణయం హర్షణీయం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణపిల్లై

భానుపురి (సూర్యాపేట) : కేంద్ర ప్రభుత్వం ఓబీసీ ఉప వర్గీకరణ నిర్ణయం హర్షణీయమని, జనాభా ప్రాతిపదికన తమిళనాడు తరహాలో దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత సత్యనారాయణపిళ్లై అన్నారు. శనివార పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్న అట్టడుగు వర్గాలను అణచివేసేందుకు క్రీమిలేయర్ పద్ధతిని అమలు చేస్తున్నారన్నారు. ఈ క్రీమిలేయర్ విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 27 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కంచుకొమ్ముల వెంకట్, నీలకంఠం చలమంద, సట్టు నాగయ్య, మేకపోతుల రాంబాబు, ఉయ్యాల నర్సయ్య, వెంకన్న, శ్రీను, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రంగయ్య పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అందించాలి



మాట్లాడుతున్న వెంకటయ్య

సూర్యాపేట అర్బన్ : బ్యాంకుల్లో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని గ్రామీణ వికాస్ బ్యాంకు తాత్కాలిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలోని జే గార్డెన్‌లో జరిగిన ఆ సంఘం 3వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సైతం తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం అమలు జరుపుతుండగా తెలంగాణలో మాత్రం ఆ రూల్స్ అమలు జరగడం లేదన్నారు. ఉద్యోగులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్లంకి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం నాయకులు అంజయ్య, ఆంజనేయులు, నర్సింహారావు, నర్సింగ్, శేఖర్, అనిల్, సత్యమూర్తి, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'చలో సూర్యాపేట'ను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేటరూరల్: ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే హలో బీసీ చలో సూర్యాపేటను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాగం రాజశేఖర్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం జనగాం క్రాస్‌రోడ్డులో హలో బీసీ చలో సూర్యాపేటకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా ఉన్న బీసీలను రాజకీయంగా ఎదగకుండా అగ్రకులాలు అణగదొక్కుతున్నాయని ఆరోపించారు. బీసీ విద్యార్థి, యువజన సంఘాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు హలో బీసీ చలో సూర్యాపేట పేరిట సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల నుంచి నాయకులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కస్పరాజు నరేష్, మల్లెబోయిన భీష్మ, రావుల సందీప్, నాగరాజు, సతీష్, సంపత్, చందు, సాయి, నవీన్, ఉపేందర్, బుచ్చిరాములు పాల్గొన్నారు.

వికలాంగుల మహాసభను జయప్రదం చేయాలి

ఆత్మకూర్(ఎస్) (సూర్యాపేట) : ఈ నెల 28న సూర్యాపేటలోని కిరాణ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి మహాసభను జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్‌బాబా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో వికలాంగులకు రూ.1,500 పింఛన్ సాధించుకున్నారని, అదే స్ఫూర్తితో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం ఉద్యమించాలన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు కానున్నారని ఈ సభకు వికలాంగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కొర్వి సైదులు, కొప్పుల కళింగరెడ్డి, నగిరె కృష్ణ, మడిపెల్లి శ్రీనివాస్, యర్రబోయిన కృష్ణ తదితరులు ఉన్నారు.

'మెట్ట'కు ప్రాణం

▶ మొదటి పేజీ తరువాయి

సూర్యాపేటలో 15.6మిల్లీ మీటర్లు, జాజిరెడ్డిగూడెంలో 13 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆత్మకూరు, మోతె, చివ్వెంల, కోదాడ, పెన్‌పహాడ్, మేళ్లచెరువు, నడిగూడెం, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాల్లో 10 మి.మీటర్ల చొప్పున వర్షం పడింది. రెండు రోజులపాటు కురిసిన వర్షాలు ఖరీఫ్ పంటలకు మేలు చేసినట్లు అయింది. ఈ ఏడాది సీజన్ ఆరంభంలో వర్షాలు కురిసినా ఆ తర్వాత ముఖం చాటేశాయి. ఇటీవల కొంతంగాకాలంగా వర్షాలు లేక రైతులు దిగాలు చెందుతున్నారు. ముఖ్యంగా పత్తి, కంది, మొక్కజొన్న సాగు చేసిన కర్షకులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు ఎదిగే దశలో వర్షాలు లేకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ దశలో రెండు రోజులపాటు కురిసిన వర్షాలతో కంది, పత్తి, మొక్కజొన్న పంటలకు మేలు చేసినట్లు అయింది. ప్రస్తుత ఖరీఫ్ సీజనల్‌లో రైతులు 33,540 హెక్టార్లలో వరి , 8,627 హెక్టార్లలో కంది, 17,531 హెక్టార్లలో పెసర, 55 వేల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. అలాగే 10 వేల హెక్టార్ల వరకు వేరుశనగ పంటను రైతులు సాగు చేశారు. ఆయా పంటలకు ప్రస్తుతం వర్షాలు ఎంతో అవసరం. అయితే వర్షాల జాడలేక రైతులు ఇబ్బంది పడ్డారు. శుక్ర, శనివారాల్లో కురిసన వర్షాలతో ఆయా పంటలకు మేలు చేసినట్లు అయ్యింది.

శిక్షణ తప్పని సరి

▶ మొదటి పేజీ తరువాయి

శిక్షణ పొందినవారు పనిచేస్తున్నా.. గ్రామీణప్రాంత పాఠశాలల్లో మాత్రం విద్యార్హత లేనివారితో బోధన చేయిస్తున్నారు. అర్హతలేని టీచర్లు తక్కువ వేతనానికైనా పనిచేయడాని ఆసక్తి చూపడం, అర్హత ఉన్న వారు ఎక్కువ వేతనాన్ని డిమాండ్ చేస్తుండడంతో యాజమాన్యాలు పూర్తిస్థాయిలో అర్హులైన ఉపాధ్యాయులను నియమించుకోవడం లేదు. ఇదిలా ఉండగా ప్రభుత్వ గుర్తింపు కోసం పాఠశాలల యాజమాన్యాలు జిల్లా విద్యాశాఖకు సమర్పింస్తున్న ప్రతిపాదనల్లో అర్హులైనవారి పేర్లు చూపిస్తూ అనర్హులతో బోధన చేయిస్తున్నారు. విద్యార్హతలు లేనివారితో పాఠాలు చెప్పిస్తుండంతో విద్యార్థులు పూర్తిస్థాయిలో విషయ పరిజ్ఞానం సాధించలేక చదువుల్లో వెనుకబడుతున్నారు. జిల్లాలో 275 ప్రైవేట్ పాఠశాలలుండగా వాటిలో కేవలం 100 మంది మాత్రమే అనర్హులు ఉన్నారని అధికారులు, యాజమాన్యాలు చెబుతున్నా అంతకుమించి అనర్హులు ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రైవేట్‌లో తేలని లెక్క..

జిల్లాలో 275 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా వాటిలో 70,000మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిలో సుమారు 2,700 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ గుర్తింపు పొందడానికి మౌలిక వసతులు, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలకు సంబంధించి తప్పులు వివరాలను విద్యాశాఖకు సమర్పిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాల్లోని చాలా పాఠశాలల్లో 30 నుంచి 40 శాతం వరకు యాజమాన్యాలు అనర్హులనే ఉపాధ్యాయులుగా నియమించుకోవడం పరిపాటిగా మారింది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ సిబ్బంది వివరాలు గోప్యంగా ఉంచడంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ఒక్కొక్క పాఠశాలలో ఐదు గురివరకు ఉపాధ్యాయ శిక్షణ లేనివారు బోధన చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శిక్షణలేని టీచర్లను నియమించుకోవడంతో విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన జరగక.. వారు విషయపరిజ్ఞానం పెంపొందడంలేదు.

ఉపాధికి దూరమవుతున్న ఉపాధ్యాయులు

జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ, పీజీ వంటి విద్యార్హతలు గల వారు ఉపాధ్యాయులుగా కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక పరమైన కారణాలతో ఉపాధ్యాయ శిక్షణ పొందలేక.. బోధనే వృత్తిగా పలువురు ఎంచుకున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో బీఈడీ, డీఈడీ శిక్షణ పొందిన వారినే నియమించాలని కేంద్రం .. రాష్ట్రాలకు ఆదేశించడంతో విద్యశాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఇలాంటివారు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయ వృత్తిపైనే ఆధారపడిన వారికి దూరవిద్యద్వారా ఉపాధ్యాయ శిక్షణ పొందే సౌలభ్యాన్ని కల్పించాలని పలువురు అభ్యర్థులు, పాఠశాలల యాజమాన్యాలు కోరుతున్నాయి.

ఇన్ సర్వీస్ ట్రైనింగ్ సౌకర్యం కల్పించాలి



ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న శిక్షణ పొందని ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ సౌకర్యం కల్పించాలి. దీంతో వారు ఉద్యోగం చేస్తూనే బీఈడీ, డీఈడీ పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అర్ధంతరంగా తొలగిస్తే వారి కుటుంబాలు వీధిన పడడమే కాకుండా పాఠశాలపై కూడా ప్రభావం చూపుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను వారి అనుభవం, నైపుణ్యం ఆధారంగా ఎంపికచేసి తీసుకుంటాం.

- వెంపటి. అజయ్‌కుమార్,
ట్రస్మా జిల్లా అధ్యక్షుడు

మా కుటుంబాలు వీధినపడతాయ్



పదేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల మా కుటుంబాలు వీధినపడే అవకాశం ఉంది. మార్చి- 2019 వరకు కాకుండా ప్రభుత్వం సుమారు 2 సంవత్సరాల వరకు అవకాశం కల్పించి, దూరవిద్యద్వారా శిక్షణ పొందే సౌకర్యం కల్పించాలి.

- ఎండీ. సయ్యద్, తుంగతుర్తి,
ప్రైవేట్ ఉపాధ్యాయుడు

పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తాం



గతంలో డైస్‌లో ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు కాలేదు. ప్రస్తుతం శిక్షణ పొందని ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరిస్తున్నాం. అనంతరం పాఠశాలకు నోటిసులు జారీచేసి, మార్చి–2019నాటికి ఉపాధ్యాయ శిక్షణ పూర్తిచేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తాం.

- బి.వెంకట నర్సమ్మ, డీఈఓ, సూర్యాపేట

సింగరేణి బొగ్గు కల్తీ

కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్టు అక్రమార్కులు బొగ్గునూ కల్తీ చేస్తున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీకి సరఫరా అయ్యే నాణ్యమైన బొగ్గులో నాసి రకం కలుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. నకిరేకల్ కేంద్రంగా నాలుగు నెలలుగా సాగుతున్న దందా గుట్టును ఖాకీలు రట్టు చేశారు.



కడపర్తి శివారులో సింగరేణి బొగ్గు కల్తీ డంపింగ్ కేంద్రం



పోలీసులు సీజ్ చేసిన ఆరు లారీలు, జేసీబీ

- నకిరేకల్ కేంద్రంగా జీరో వ్యాపారం
- నాణ్యమైన బొగ్గులో నాసిరకం కలుపుతున్న వైనం
- నాలుగు నెలలుగా సాగుతున్న దందా గుట్టును రట్టు చేసిన ఖాకీలు
- ఆరు లారీలు, జేసీబీ స్వాధీనం

నకిరేకల్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి నుంచి నిత్యం మూడు లారీల బొగ్గు వాడపల్లి సమీపంలోని డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి సరఫరా అవుతోంది. అయితే హైదరాబాద్‌కు చెందిన రఘురామ్, గణేష్, యాదయ్య అనే వ్యక్తులు సదరు సింగరేణి నుంచి వచ్చే బొగ్గు లారీల యజమానులతో కుమ్మక్కయ్యారు. ఈ లారీలు సింగరేణి నుంచి వయా కోదాడ మీదుగా వాడపల్లిలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్లాల్సి ఉంటుంది. సదరు వ్యాపారులు నకిరేకల్‌లోని కడపర్తిరోడ్డు వెంట డంపింగ్ కేంద్రం నెలకొల్పారు. ఇక్కడ డేరాను ఏర్పాటు చేసి గ్రేడింగ్ మిషన్‌తో బొగ్గును గ్రేడ్ చేస్తున్నారు. సింగరేణి బొగ్గును తీసుకుని వస్తున్న లారీలను నకిరేకల్‌లోని డంపింగ్ కేంద్రానికి తరలించి ఇక్కడ బొగ్గును కల్తీ చేసి తిరిగి డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

నాలుగు నెలలుగా ..

నకిరేకల్ కేంద్రంగా సింగరేణి బొగ్గు కల్తీ వ్యాపారం నాలుగు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. సింగరేణి నుంచి గ్రేడ్–1 లారీ లోడ్‌కు రూ.95వేలు ధర పలుకుతుంది. ఈ బొగ్గులో టన్ను రూ.4వేల నుంచి రూ.5వేల ధర ఉంటుంది. లారీలో సుమారు 21టన్నుల బొగ్గు నింపుతారు. లోగ్రేడ్‌కు సంబంధించి సింగరేణి బొగ్గు లారీ లోడుకు రూ.31,500 ధర ఉంటుంది. ఈ లోగ్రేడ్ బొగ్గు టన్నుకు రూ.1500పలుకగా, పొడిబొగ్గు లారీలోడు రూ.21వేయి ధర ఉండగా టన్నుకు రూ.1000 ధర ఉంటుంది. సదరు ముగ్గురు పథకం ప్రకారం సింగరేణి నుంచి డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి వచ్చే లారీల యజమానులతో కుమ్మక్కై సింగరేణి నుంచి గ్రేడ్ –1 లారీ లోడ్ తెప్పించి నకిరేకల్‌లోని కడపర్తి రోడ్డు వెంట ఉన్న డంపింగ్ కేంద్రంలో చేరవేస్తారు. ఇక్కడ గ్రేడ్–1బొగ్గును వేరు చేసి కొంత లోగ్రేడ్ బొగ్గు, కొంత పొడిబొగ్గును మిక్సింగ్ చేసి తిరిగి లారీ లోడును డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి పంపిస్తున్నారు.

ప్రతి రోజు మూడు లారీలు..

నాలుగు నెలలుగా సాగుతున్న సింగరేణి బొగ్గు కల్తీదందాతో సదరు వ్యాపారులు లక్షల రూపాయలను అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు మూడు లారీలు ఎగుమతి అయితే ఒక్కలారీ లోడు విలువ రూ.95వేలు కాగా మూడు లారీలకు కలుపుకుని రూ.2.85లక్షలు ఉంటుంది. ఇలా ప్రతి రోజు లోగ్రేడ్‌బొగ్గు, పొడిబొగ్గును తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధర పలికే గ్రేడ్–1 సింగరేణి బొగ్గులో మిక్సింగ్‌చేసి పంపడంతో ప్రతి రోజు లక్షల్లోనే ఆదాయం ఉంటోంది. ఈ నాలుగు నెలలలో కోట్ల రూపాయల పైగా సొమ్ము పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది.

ఆరు లారీలు, జేసీబీ స్వాధీనం

నకిరేకల్‌లోని కడపర్తి రోడ్డులో సాగుతున్న అక్రమ బొగ్గు కల్తీ డంపింగ్ కేంద్రంపై శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సీఐ సుబ్బిరామిరెడ్డి, ఎస్‌ఐ నర్సింహారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు చేశారు. డంపింగ్ కేంద్రం వద్ద ఆరు సింగరేణి బొగ్గు లోడు లారీలు, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దాడి చేసిన క్రమంలో లారీ డ్రైవర్‌లు పరారయ్యారు. డంపింగ్ కేంద్రాల వద్ద ఉన్న వర్కర్ కుమ్మం సైదులును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సదరు వర్కర్ సైదులు మహబూబ్ నగర్ జిల్లా వాసి. ఈ వర్కర్‌ను పోలీసులు ఆరా తీయగా హైదరాబాద్‌కు చెందిన రఘురామ్, గణేష్, యాదయ్యలు ఇక్కడ డంపింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సింగరేణి బొగ్గును కల్తీ చేసి వాడపల్లి సమీపంలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నట్లు పోలీసులతో పేర్కొన్నాడు. ఈ సమాచారాన్ని వాడపల్లిలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తెలియజేయడంతో అక్కడి నుంచి క్వాలిటీ మేనేజర్ నర్సింహారావు నకిరేకల్‌కు చేరుకున్నారు. నర్సింహారావు ఫిర్యాదు రఘురామ్, గణేష్, యాదయ్యలపై, ఆరు లారీల యజమానులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. ధనూష్ ఎంటర్ ప్రైజర్స్ హైదరాబాద్ పేరుతో బిల్లులు దొరికాయని తెలిపారు. గ్రేడ్ 1 రకం సింగరేణి బొగ్గును తీసుకువచ్చి లోగ్రేడ్‌లో ఉన్న అదే సింగరేణి బొగ్గును మిక్సింగ్ చేసి డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నట్లు తెలిపారు.



గ్రేడింగ్ చేసే మిషన్

సోదరి పరిస్థితి బాగోలేదని..

- మనస్తాపంతో తమ్ముడి ఆత్మహత్య

మిర్యాలగూడ రూరల్ : దంపతుల మధ్య నెలకొన్న చిచ్చు ఒకరి బలవన్మరణానికి దారి తీసింది. వివరాలు.. మండల పరిధిలోని తుంగపహాడ్ గ్రామానికి చెందిన దొంతరబోయిన పాండు, విజయలక్ష్మిలకు కుమారుడు , కూతురు సంతానం. కుటుంబ తగాదాల కారణంగా తల్లిదండ్రి నాలుగేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నారు. అయితే అప్పటికే కుమార్తెకు వివాహం చేశారు. కాగా కుమారుడు దొంతరబోయిన పవన్ (17) ఇంట్లో ఒంటరిగా ఉంటూ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల దంపతుల మధ్య జరిగిన గొడవల కారణంగా సోదరి తల్లిగారింటికి వచ్చింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన పవన్ శనివారం సోదరి ఇంట్లో లేని సమయంలో ఉరేసుకున్నాడు. తిరిగి ఇంటికి వచ్చిన సోదరి ఈ విషయాన్ని గుర్తించి ఇరుగుపొరుగు వారికి చెప్పింది. వారు వచ్చి పరిశీలించే సరికి అప్పటికే పవన్ మృతిచెంది ఉన్నాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

కారు బోల్తా.. ఐదుగురికి గాయాలు

చింతపల్లి : హైదరాబాద్ – నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని వింజమూరు గ్రామపంచాయతీలోని దేవులతండా సమీపంలో శనివారం కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్, శ్రావణి, సాహిద్, ఖాసిన్‌బి, యాగవేందర్‌సింగ్ సాగర్ వెళ్తున్నారు. వింజమూరు వద్దకు రాగానే కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో కారులో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చింతపల్లి : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్–నాగార్జున సాగర్ ప్రధాన ర హదారిపై మండలంలోని వింజమూరు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉండొచ్చని పేర్కొంటున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సూర్యాపేటరూరల్ : అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని శనివారం పోలీసులు పట్టుకున్నారు. సూర్యాపేటరూరల్ ఎస్‌ఐ జి.శ్రీనువాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నూతన్‌కల్ మండలం సోమ్లాతండాకు చెందిన గుగులోతు లింగా ఆలియాస్ నాగు పదేళ్ల క్రితం సూర్యాపేట మండలం గాంధీనగర్ గ్రామ ఆవాసం బాషనాయక్‌తండాకు వచ్చి స్థిరపడ్డాడు. ఉపాధి నిమిత్తం గ్రామాల్లో నూకలకు ఉప్పు విక్రయిస్తూ జీవనోపాధి పొందేవాడు. కాగా ఉప్పు వ్యాపారంలో లాభం ఎక్కువగా లేకపోవడంతో కొంత కాలంగా గ్రామాల్లో రూ.5కు రేషన్ బియ్యం ప్రజల వద్ద కొనుగోలు చేస్తూ రూ.10 కి విక్రయిస్తున్నాడు. కొనుగోలు చేసిన బియ్యం నిల్వ చేసేందుకు గాను యండ్లపల్లి గ్రామంలో ఉగ్గ రాముల ఇంట్లో ఓ గది అద్దెకు తీసుకున్నాడు. రేషన్ బియ్యం నిల్వ చేసిన సమాచారం తెలియడంతో పోలీసులు యండ్లపల్లిలో ఉగ్గ రాములు ఇంట్లో సోదాలు చేయగా 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయి. రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు బియ్యం కొనుగోలు చేసిన నిందితుడు గుగులోతు లింగా ఆలియాస్ నాగును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్‌ఐ తెలిపారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించామన్నారు. లింగా గతంలోనూ 40 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను మిర్యాలగూడెంకు చెందిన వ్యాపారి రమణకు విక్రయించారని తెలిపారు.

రెండెకరాలు.. రెండు హత్యలు

వీడిన జంట హత్యల కేసు మిస్టరీ

- బంధువులే నిందితులు
- ఏడుగురి అరెస్ట్, రిమాండ్

కనగల్:

రెండెకరాల భూమి రెండు కుటుంబాల్లో చిచ్చురేపింది.. నివురుగప్పిన నిప్పులా మారిన పాతకక్షలు భగ్గుమని చివరకు ఇద్దరి ప్రాణాలను బలిగొన్నాయి.. కనగల్ మండలంలో ఇటీవల చోటు చేసుకున్న జంట హత్యల కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. బంధువులే ఘాతుకానికి ఒడగట్టినట్టు పోలీసుల విచారణలో తేలింది. దారుణానికి పాల్పడిన ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అంతకుముందు కనగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చండూర్ సీఐ రమేశ్‌కుమార్ కేసు వివరాలు వెల్లడించారు.

బతుకుదెరువు కోసం..

చండూరు మండలం నెర్మట నుంచి దశాబ్దం క్రితం యాదయ్య తన భార్య ముగ్గురు కొడుకులతో కలిసి కురంపల్లికి వచ్చాడు. యాదయ్య భార్య యాదమ్మ అమ్మమ్మ ఊరు కావడంతో మేనమామలు పాండరయ్యతో పాటు మరో ముగ్గురు మామల దాపులో ఉంటున్నారు. ఈ క్రమంలో పాండయ్య పెద్ద కొడుకు అక్కలయ్య కులాంతర వివాహం చేసుకున్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు రావడంతో పాండరయ్య 2.5 ఎకరాల భూమిని కోడలు పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకవేళ విడాకులు తీసుకుని వెళ్లిపోతే భూమి పాండరయ్య కుటుంబానికి చెందే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కోడలు విడాకులు తీసుకుని వెళ్లిపోగా ఆమె పేరున ఉన్న భూమిని యాదయ్య కొనుగోలు చేయడంతో ఐదేళ్లుగా రెండు కుటుంబాల్లో వివాదం సాగుతోంది.



కనగల్: కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రమేశ్‌కుమార్

కొడుకును కొట్టారని..

తమ భూమిని ఏ విధంగా కొనుగోలు చేశారని పాండరయ్య పెద్ద కుమారుడు అక్కలయ్య ఇటీవల యాదయ్య అతడిని కుమారులు దాసరి ఆంజనేయులు, అన్నమయ్యను నిలదీశాడు. దీంతో వారు అక్కలయ్యను చావబాదారు. విషయం తెలుసుకున్న పాండరి తమ భూమిని అక్రమంగా కొనుగోలు చేయడమే కాకుండా కుమారుడిని కొట్టారని కక్ష పెంచుకున్నాడు.

అదును చూసి..

యాదయ్య కుమారులు ఒంటరిగా ఎక్కడ దొరుకుతారని పాండరి అదును కోసం చూడసాగాడు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 22న వ్యవసాయ భూమి వద్దకు వచ్చిన దాసరి ఆంజనేయులు, అన్నమయ్యను అప్పటికే అక్కడ మాటు వేసిన దోటి పాండరయ్యతోపాటు ఆయన కొడుకులు అక్కలయ్య, మల్లేశ్, పాండరయ్య తమ్ముడైన వెంకటేశం ఆయన ముగ్గురు కొడుకులు సైదులు, భరత్, కిరణ్‌లు మారణాయుధాలతో దారుణంగా నరికి చంపారు. భూ వివాదంతోనే హత్యలు చోటుచేసుకున్నాయన్న కోణంలో పోలీసులు విచారణ జరిపారు. అప్పటికే పరారీలో ఉన్న పాండరిపై అతడి కుటుంబ సభ్యులను అనుమానించారు. శనివారం రేగట్టెలు ఉన్నారన్న సమచారం మేరకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారని సీఐ వివరించారు. ఏడుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై డి. నర్సింహులు, రాజు, మధు, వెంకటయ్య, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
33.4°/23.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


W టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం –ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



చేనేత కళ అద్భుతం



మగ్గాలను పరిశీలిస్తున్న విదేశీ ప్రతినిధులు



వినాయక విగ్రహం వద్ద ఫొటో దిగుతున్న విదేశీయులు

- విదేశీ అధికారుల కితాబు
- పోచంపల్లిలో చేనేత వస్త్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి(భువనగిరి) : ప్రాచీన సంప్రదాయ చేనేత కళ అద్భుతంగా ఉందని విదేశీ ప్రతినిధులు కొనియాడారు. హైదరాబాద్‌లో జరుగుతున్న '24వ, కాంగ్రెస్ అండ్ జనరల్ అసెంబ్లీ ఆఫ్ ది ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ' అంతర్జాతీయ సదస్సుకు హాజరైన యూరోపియన్ దేశాలకు చెందిన 39 మంది శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రొఫెసర్ల బృందం శనివారం పోచంపల్లిని సందర్శించింది. స్థానిక టూరిజం పార్క్, చేనేత గృహాలను సందర్శించారు. మగ్గాలు, వాటిపై తయారవుతున్న చేనేత వస్త్రాలను పరిశీలించి చేనేత కార్మికుల కళా నైపుణ్యాలను కొనియాడారు. అలాగే భూదానోద్యమ చరిత్ర ఫొటో గ్యాలరీ, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత గృహాలను సందర్శించి కార్మికుల జీవన స్థితిగతులు, ప్రభుత్వ పథకాలు, గిట్టుబాటు, మార్కెటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినోబాబావే మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఫొటోలు దిగి సందడి చేశారు. వినాయక పండుగ విశిష్టతను తెలుసుకొని అబ్బురపడ్డారు. వీరికి టూరిస్ట్ గైడ్‌లు వెంకట్, సురేశ్ మార్గదర్శకం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి


- మంత్రి జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేట మున్సిపల్ పాలకవర్గానికి అభినందన



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధిశాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 74 మట్టి విగ్రహాలను అన్ని వార్డులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే విధంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా అన్ని పండుగలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందన్నారు. మూడేళ్ల నుంచి మున్సిపాలిటీ నిధులతో మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కమిషనర్ వడ్డె సురేందర్, మార్కెట్ చైర్మన్ వైవీ, వైస్ చైర్‌పర్సన్ నేరెళ్ల లక్ష్మి, కౌన్సిలర్లు వర్దెల్లి శ్రీహరి, ఆకుల లవకుశ, గండూరి పావని, బైరు దుర్గయ్యగౌడ్, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



శుభకార్యం తలపెట్టాలన్నా.. అశుభకార్యం జరపాలన్నా.. పువ్వులు లేనిదే నిర్వహించ లేము. ఏ పూజ చేయాలన్నా.. మొదటగా గుర్తొచ్చేది పూలే. అలాంటి పూల అమ్మ కానికి సూర్యాపేటలో ఏకంగా ఒక సెంట రే ఉందటే ఇతర ప్రాంతాల వాసులు నమ్మరు. కానీ ఇది నిజం.. పేటలో పూలసెంటర్ అంటే అందరికీ తెలిసిన ప్రాంతమనే చెప్పాలి. ఈ పూల సెంర్‌కు ఒకటి కాదు రెండు కాదు 60 ఏళ్లు చరిత్ర ఉందటే నమ్మశక్యం కాదు. పూల వ్యాపారమే చిరునామాగా ఈ సెంటర్ పిలుస్తుంటారు. అందుకే ఈ సెంటర్ పూల సెంటర్‌గా ప్రాచుర్యం పొందింది. ఇక్కడ పూల వ్యాపారం చేస్తూ దాదాపు 15 షాపులు దశాబ్దాలుగా జీవనం సాగిస్తుండడం విశేషం.

పూల పరిమళం





ఆరు పదుల చరిత్ర గల పూల సెంటర్

- పూల వ్యాపారానికి చిరునామాగా..
- అందుబాటులో అన్నిరకాల పూలు
- ఆర్డర్లపై గజమాలలు సిద్ధం
- 'పేట'లో ప్రత్యేక స్థానం

సూర్యాపేటలోని పూల సెంటర్

20 ఏళ్లుగా ఇదే వ్యాపారం



మేం 20 ఏళ్లుగా పూలు విక్రయిస్తున్నాం. ఆర్డర్లపై మాలలు తయారు చేస్తుంటాం. ఏ సమయంలో వచ్చినా మాలలు కట్టి ఇస్తున్నాం. నేటి వరకు ఇంకా కిరాయి షాపుల్లోనే పూలను విక్రయిస్తున్నాం.

- చాగంటి ఏసు, పూల వ్యాపారి

పూల విక్రయాలతో జీవనం



మొదటి నుంచి మా కు టుంబం పూల విక్రయంతోనే జీవనం సాగిస్తోంది. మా నాన్న 40 ఏళ్ల పాటు పూలసెంటర్‌లో పూలు అమ్మారు. ఆ తర్వాత నేను అమ్ముతూ వస్తున్నాను.

-ఎల్.సతీష్, పూల వ్యాపారుల సంఘం కార్యదర్శి

భానుపురి :

సూర్యాపేట నడిబొడ్డున వేసిన బొడ్రాయికి అతి సమీపాన.. హైదరాబాద్ – విజయవాడ ప్రధాన రహదారిపై నాలుగు కూడళ్ల చౌరస్తా అది. దాదాపు అరవై ఏళ్ల క్రితం 6 బండికొట్లుపై ఇక్కడ పూలు అమ్మే వారు. రానురాను పట్టణం పెరగడంతో పూ లు అమ్మే కొట్లు కాస్త 15 షాపులకు పెరిగాయి. అదే ఇప్పుడు పూల సెంటర్‌గా పేరు పడింది. పూలసెం టరంటే రకరకాల పూలకు అడ్డాగా మారింది. బంతి, చామంతి, గులాబీ, సన్నజాజి, బొండుమల్లెలు, కనకాంబరాలు ఇలా అన్ని రకాల పూలు విడిగా. మాలలతో అందుబాటులో ఉం టున్నాయి. పూలు తీసుకోవాలంటే పట్టణ, రూరల్ ప్రాంత ప్రజలంతా నేరుగా ఈ సెంటర్‌కే వస్తుంటారు. ఇక్కడి వ్యాపారులంతా తమ తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా పూల అమ్మకం వృత్తిలోనే కొనసాగుతున్నారు.

హైదరాబాద్ టు సూర్యాపేట

నిత్యం ఈ సెంటర్‌లో వేలాది రూపాయల వ్యాపారం సాగుతోంది.. విడి పూలతో పాటు మాలల కోసం హైదరాబాద్‌లోని గుడిమల్కాపురం పూలమార్కెట్ వ్యాపారులు నుంచి సేకరిస్తుంటారు. అక్కడి నుంచి తెచ్చే పూలతో ఆర్డర్లపై కావాల్సిన రీతిలో మాలలు తయారు చేసి విక్రయిస్తుంటారు. ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో పూలకు కొరత ఉన్న సమయంలో బెంగుళూరు నుంచి తెప్పించి విక్రయిస్తుంటామని పలువురు పేర్కొన్నారు. పూల విక్రయాలతో 15 కుటుంబాలు జీవనం సాగిస్తూనే మరో 40 నుంచి 50 మందికి ఉపాధి కల్పిస్తున్నారు.

పబ్లిక్ డిమాండ్

ఎఫ్‌ఎం రేడియో స్టేషన్ నిర్మించాలి



భానుపురి : సూర్యాపేట పట్టణ ప్రజలకు వినోదం కోసం ఎఫ్‌ఎం రేడియో స్టేషన్‌ను నిర్మించాలి. ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులు ఈ విషయమై హామీనిస్తున్నా.. కార్యరూపం దాల్చడం లేదు. ప్రస్తుతం హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న ఎఫ్‌ఎం సిగ్నళ్లు సరిగా రావడం లేదు. తక్షణమే ఎఫ్‌ఎం రేడియో స్టేషన్‌ను నిర్మించాలి.

- గుగులోతు లింగరాజు

ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి



సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. బొడ్రాయి బజార్, కూరగాయల మార్కెట్ రోడ్, ఎంజీ రోడ్‌లో నిత్యం వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.

- ఎన్. దశరథ, పట్టణ వాసి

న్యూ ట్రెండ్



మార్కెట్లోకి హార్‌నెట్

సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డు నుంచి కొత్త బస్టాండ్‌కు వెళ్లే రోడ్డులో గల శ్రీవిఘ్నేశ్వర హోండా షోరూంలోకి బీఎస్-4 ఇంజిన్‌తో హార్‌నెట్ ఎస్‌పీఎల్ 5ఐడీ కొత్త మోడల్ బైక్ వచ్చింది. 160 సీసీ ఇంజన్ సామర్థ్యం గల ఈ బైక్ లీటర్ పెట్రోల్‌కు 60 కిలోమీటర్ల మైలేజీ రానుంది. హోండా కంపెనీ తీసుకొచ్చిన నూతన మోడల్ మార్కెట్‌లో అందుబాటులో ఉంది.
దీని ధర 95,327 రూపాయలు.

- భానుపురి

త్రోబాల్ టీం ఇండియా కెప్టెన్‌గా జాన్‌రెడ్డి



ఆత్మకూరు/ మోత్కూరు: మలేషియాలో ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఇండియా త్రోబాల్ టీం కెప్టెన్‌గా యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన డి.జాన్‌రెడ్డి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో జరిగే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఎన్నో బహుమతులు గెలుపొందానని తెలిపారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని బంగారు పథకం గెలుపొందడం జరిగిందని తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ **2BHK** ఫ్లాట్స్ అమ్మబడును. Ready to Occupy శివసాయి ఎన్‌క్లేవ్, సాయినగర్, Near Dvk Road Bus Stop, నల్లగొండ సంప్ర॥ వై.కోటిరెడ్డి. సెల్ : 789315582 [Y-410942]

■ Nalgonda 1. 3FLS Bldg 7600 Sft Padmavathi Cly 2. 2250 Sq Yds FCI Rd BTS For Schools, Function Hall etc. 3. Other Plots 4. 530 Sq Yds House 4 Rds, 5. 6½ AC Land Nlg Town. Cell: 9515364280 [YA-10105]

PLOT FOR SALE

■ హైదరాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ.లకే HMDAలో ప్లాట్స్ కలవు. 22 లక్షలకే 2BHKహౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. Ph: 9642151387. [HA-1592]

Education

■ ఒకే సంవత్సరంలో **10th, Inter, BA, B.Com, B.Sc,** MA, M.Com, M.Sc, MBA, BLIS, MLIS, Diploma, B.Tech పూర్తి UGC Approved University, MAHARSHI Open College, 8374627898, 8977627898 [WA-912]

■ **మదీన & నవభారత్ హిందీ పండిట్** కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. సెల్: 88855 05185, 96426 57140 [L-598016]

■ **Inter/Degree one sitting direct** 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.ed/P.hd. Cont: 9966028640 [HA-529]

Services

■ శ్రీగంధం మొక్కలు 1 ఎకరంలో నాటండి 10 సం॥రాలలో కోటీశ్వర్లుకండి. నిమ్మ, బత్తాయి, మామిడి మొక్కలకై సంప్రదించండి. సంప్ర॥ సెల్ : 8919886783 [Y-410946]

OLDAGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

COMPUTERS



BUSINESS OFFER

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-173]

■ శ్రీనివాస క్యాండిల్స్ నల్లగొండ కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదించుకోండి అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సెల్: 73374 72363 [Y-410947]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

శిక్షణ - ఉపాధి

■ నల్లగొండ లో ఉచిత శిక్షణ & ఉద్యోగావకాశం ICAD & రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 18-26 సం॥ వయస్సు గల 10th పాస్, ఎస్.సి., ఎస్.టి. గ్రామీణ నిరుద్యోగ యువకులకు (DDUGKY) టాలీ, అకౌంట్‌లో 3 నెలల ఉచిత హాస్టల్ తో శిక్షణ & Job జాబ్ కల్పించబడును. సంప్ర॥ 8919351869 [Y-461399]

వరుడు కావలెను

■ పద్మశాలి 32 Yrs., Hight 5.2, M.Sc B.Ed Red కలర్ వధువుకు Software వరుడు కావలెను. పి. ప్రభాకర్ సంప్ర॥ 9912981290 [Y-410944]

Wanted

■ **Field Service Technicians for a** Reputed co. at Hyderabad. Free Accomodation Qly: ITI/Diploma/ SSC, Salary+Inc @ 9298055992 [H-691254]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు భువనగిరిలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, భువనగిరి ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-593]

■ క్రొత్తగా ప్రారంభించిన జిల్లాలలో మండలాలవారీగా నందు మా SBCO 26 సం॥లోపు యువకులకు పర్మినెంట్ జాబ్స్ కలవు. Q:10th to డిగ్రీ, రూంఫ్రీ, నోఫీజ్. 9505796719 [S - 608604]

■ ఇఫ్కో - టోకియో ఇన్స్యూరెన్స్ కంపెనీ నందు మిర్యాలగూడ, సూర్యాపేటలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు:27 సం॥లు ఏదైన డిగ్రీ. సంప్ర.9848182135, 8074144324 [Y-461393]

■ **TVS ఆటో షోరూం** నందు, నల్లగొండ, మిర్యాలగూడ లో మేనేజర్, టీం లీడర్, ఎగ్జిక్యూటీవ్స్ గా పనిచేయుటకు కావలెను. అకౌంటెంట్ మిర్యాలగూడలో కావలెను. సంప్ర॥ 91000 23676, 8099499960, mardatacenter@gmail.com [Y-461275]

■ **WANTED** Teachers for reputed School in Huzurnagar Trained and Experienced Teacher Required to Handle High School Maths & Science Subjects. 9000560077, 9000170077, 9963563057 [Y-461397]

■ **WANTED** Male / Female Wardens to Work in Junior College as Full Time in Alpha Junior College, Nalgonda. Contact : 9948105500, 7732046644 [YA-1838]

■ సప్తగిరి స్కూల్ UPS/E.M. పానగల్ నందు 1-7th English మరియు Primary Classes All Subjects బోధించుటకు టీచర్స్ కావలెను. సంప్ర॥ 9704181655, 9948106861 [Y-461396]

■ నల్లగొండ లోని రెన్సీ రెస్టారెంట్ లో పనిచేయుటకు, తందూరి మాస్టర్, ఆల్‌రౌండ్ మాస్టర్, సౌతిండియన్ మాస్టర్, మరియు క్లీనింగ్ బాయ్స్ కావలెను.సంప్ర॥ 9052566638 [YA-1019]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి A: 18-35, Q: 10th & Above@Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad.Ph: 9000714503/ 9177787042 [H-693520]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

టైలరింగ్ కోర్సులో శిక్షణ

సాక్షి మైత్రి మహిళ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..
మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..
రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్ వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..
స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు
30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

రిజిస్ట్రేషన్ తేదీలు
24.8.17 నుంచి 29.8.17 వరకు.
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

ఆటలో మెళకువలు పాటిస్తే.. విజయం మనదే



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డెవిడ్

యాదగిరిగుట్ట: క్రీడల్లో మెలుకువలు పాటిస్తే విజయం మనదే అవుతుందని అంతర్జాతీయ రగ్బీ కోచ్‌లు డెవిడ్ (స్కాట్‌ల్యాండ్), అలియాన్ (ఆస్ట్రేలియా) అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో యాదాద్రి స్పోర్ట్స్‌క్లబ్, తెలంగాణ రగ్బీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇండియాలో రగ్బీ క్రీడను బలోపేతం చేయడానికి గ్రామీణ స్థాయి క్రీడకారులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రగ్బీ క్రీడకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆలాంటి క్రీడలను ఆడాలంటే ఎంతో మంది భయపడుతారని తెలిపారు. ఆ భయాన్ని పోగ్గొటడానికే హైదరాబాద్, కర్నూర్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్‌ఐ లింగయ్యయాదవ్, ఎస్‌ఐ-2 నాగిరెడ్డి, కేసరి యువజన సంఘం అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలతో పాటు ఇలాంటి క్రీడలను ఆడడానికి క్రీడకారులు ముందుకు రావాలన్నారు. ఈ ఒక్క రోజు శిక్షణలో పట్టణంలో ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు 2000కు పైగానే పాల్గొని మెలుకువలు నేర్చుకున్నారు. యాదాద్రి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బీబీనగరం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్‌ఏ జాయింట్ సెక్రటరీ శేషు, సభ్యులు ముఖేష్, అజయ్, ఇండియన్ సీనియర్ ప్లేయర్ వెంకట్, యాత్ర స్వచ్ఛంధ సంస్థ కన్వీనర్ సుర్పంగ శివలింగం, ఆయా స్కూల్స్ ప్రిన్సిపాల్స్ రాంరెడ్డి, రమాదేవి, పీఈటీలు పరశురాములు, హేమలత, నరేష్, రమ్య, ప్రేమలత, సౌజన్య, కరాటే కోచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చట్టాలను అధ్యయనం చేయాలి

నల్లగొండ లీగల్



జ్యోతి వెలిగించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి తిరుమల్‌రావు

న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా జడ్జి డి.తిరుమలరావు అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధి కారసంస్థ సహకారంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్యానల్ న్యాయవాదులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శనివారం ఉదయం ఆయన నల్లగొండలోని న్యాయసేవా సదన్‌లో ప్రారంభించి మాట్లాడారు. రోజు రోజుకూ కొత్త కొత్త చట్టాలు వస్తున్నాయని, ఆ చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిద కోర్టుల తీర్పులను, న్యాయనిపుణుల అభిప్రాయాలను నిరంతరం తేల్చుకోవాలన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం, అందించేందుకు ప్యానల్ న్యాయవాదులు కృషిచేయలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ వర్కుషాప్‌లో న్యాయమూర్తులు సి.పి.విందేశ్వరి, కె.రాణి, న్యాయనిపుణులు ఎస్.నంద, జి.నారాయణ, నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.ఉమామహేశ్వర్, జి. శ్రీనివాసచక్రవర్తి, న్యాయవాదులు మి ర్యాల లెనిన్‌బాబు, ఎన్.భీమార్జున్‌రె డ్డి, పెరుమాళ్ల శేఖర్, యామినిదేవి, ప్రగతి, మంద నగేష్, డి.నర్సాజి, తదితరులు ఉన్నారు.

సాంకేతిక విద్యపై దృష్టిసారించాలి

మిర్యాలగూడ రూరల్ : సాంప్రదాయ విద్యావిధానం వీడి సాంకేంతిక విద్యపై విద్యార్థులు దృష్టి సారించాలని ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ముప్వారామారావు సూచించారు. శనివారం మండలం పరిధిలోని తుంగపహాడ్ మోడల్ స్కూల్ ల్లో ప్రజా సైన్స్ వేదికను నిర్వహించి విద్యార్థులకు మూఢ నమ్మకాలు-నిజాలు శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముహుర్తాలు, జాతకాలు మనిషి జీవితాన్ని మార్చలేవని అన్నారు. ఏ ముహూర్తం చూసుకుని ప్రకృతిలోని స్యూర్య రశ్మి గాలి ప్రసరిస్తుందని విద్యార్థులను ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కిరణ్, కవిత, యాదగిరి పాల్గొన్నారు.



‘మట్టి వినాయక విగ్రహాలను పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి’ అనే పర్యావరణవేత్తలు, సామాజికవేత్తలు సూచించిన మాటలను వారు ఆదర్శంగా తీసుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలకు చరమ గీతం పాడి మట్టి విగ్రహాల తయారీకి ముందుకొచ్చారు. ఏళ్ల తరబడి ప్రతి వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఎకో గణేశ్ విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న పర్యావరణ మిత్రులపై ఈ వారం వీకెండ్ స్పెషల్.

మట్టి గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠకే జై..

- పర్యావరణం పరిరక్షణ, నీటి కాలుష్యాన్ని అరికడుతున్న మిత్రులు
- చెరువు మట్టిని ఉపయోగించి తామే స్వయంగా తయారీ
- ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి జిల్లాలోని యువత



ఎకో..దంతుడు

సూపర్.. చారి బ్రదర్స్

కోదాడ :

వచ్చిన పనిని, చేస్తున్న వ్యాపారాలను వదులకుని పర్యావరణ హితం కోరి సోదరులు పురుషోత్తమాచారి, పరిపూర్ణచారి కోదాడలో ప్రారంభించిన విశ్వకర్మ మట్టి విగ్రహాల తయారీ కేంద్రం.. నేడు పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది. పర్యావరణ ప్రేమికులు కూడా ఈ కేంద్రాన్ని ఆదరిస్తుండడంతో నేడు వారు వందల సంఖ్యలో ఎకో ఫ్రెండ్లీ (మట్టి) వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. సంవత్సరంలో దాదాపు 8 నెలల నుంచి వారు ఈ విగ్రహాల తయారీలో నిమగ్నం అవుతున్నారు. అడుగు నుంచి 15 అడుగుల మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందడంతో పాటు పర్యావరణ హితమైన గణపతులను తయారు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

కలెక్టర్ ఫిదా..

మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఇటీవల సూర్యాపేట కలెక్టర్ సురేంద్రమోహన్ సందర్శించారు. ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను చూసి ఆయన ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచితంగా పంపిణీ చేయడానికి ఆయనే స్వయంగా 70 విగ్రహాలు కొనుగోలు చేశారు. వచ్చే సంవత్సరం విగ్రహాల తయారీకి స్థలంతో పాటు కొంత ప్రోత్సాహం కూడా అందిస్తామని ఆయన వారికి హామీ కూడా ఇచ్చారు. దీంతో వారికి మరింత ధైర్యం వచ్చింది.

కష్టపడి చేస్తున్నాం



మా పనులు వదులుకుని దాదాపు 8 నెలలుగా కష్టపడితే 100 విగ్రహాలు తయారు చేయగలిగాం. మార్కెట్‌లో రేట్లు కూడా తక్కువగానే నిర్ణయించాము. లాభాలు లేవు. కానీ మా కుటుంబం బతుకుతుంది. ప్రభుత్వం, ప్రజల నుంచి ఆదరణ లభిస్తే మరిన్ని విగ్రహాలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

- పురుషోత్తమాచారి



కోదాడలో చారి బ్రదర్స్ తయారు చేసిన మట్టి విగ్రహాలు

ఎనిమిదేళ్లుగా..

చిట్యాల (నకిరేకల్) :

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మండలోజు వినయ్ ఐటీఐ పూర్తి చేసి ఓ పరిశ్రమలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన రంగుల రంగుల వినాయక విగ్రహాలతో జరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన వినయ్ స్వయంగా ఎనిమిదేళ్లుగా మట్టితో తయారు చేసిన వినాయకుడి విగ్రహంతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాడు. వినాయక ఉత్సవాలకు వారం రోజుల ముందుగానే గ్రామ శివారులోని చెరువు మట్టిని సేకరించి, కావాల్సిన విధంగా డిజైన్ చేసుకుని వినాయక విగ్రహాన్ని తయారు చేసుకుంటాడు. ఐదు అడుగులు ఎత్తు వరకు విగ్రహాలను తయారు చేసి ప్రకృతి రంగులనే ఉపయోగిస్తాడు. ఈ విగ్రహానికి గ్రామస్తులు సైతం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.



ప్రత్యేక అలంకరణలో మట్టి గణేశుడు

మట్టి విగ్రహాలతోనే మేలు



చెరువు మట్టితోనే ఎనిమిదేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నా. ఈ ఏడాది కూడా మట్టితో విగ్రహాన్ని తయారు చేసి చూడడానికి అందంగా ఉండేందుకు ప్రకృతి రంగులు వేశా. అందరూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి. పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం.

- మండలోజు వినయ్, గుండ్రాంపల్లి, చిట్యాల మండలం

ఈ ఇద్దరు సోదరులు.. పర్యావరణ మిత్రులు

మా నాన్న నుంచి నేర్చుకున్నాం..



మా నాన్న మట్టితో వినాయకుడి విగ్రహాలు తయారు చేస్తుండగా చూసి నేర్చుకున్నాం. నాటి నుంచి నేటివరకు మట్టితోనే వినాయకుడి విగ్రహ ప్రతిమలు తయారు చేస్తున్నాం. గ్రామస్తులు ఎక్కువగా మట్టి వినాయకులే వాడతారు. మట్టి వినాయకులకు పూజలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

- కాసోజు సంపత్ కుమార్, మట్టివినాయకుల ప్రతిమల తయారీదాడుడు, రాజాపేట

రాజాపేట (ఆలేరు) :

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు సోదరులు కాసోజు సంపత్‌చారి, బ్రహ్మచారి ప్రతి ఏటా మట్టివినాయకుల తయారీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. తమ తండ్రి ద్వారా నేర్చుకున్న వినాయక విగ్రహాల ప్రతిమల తయారీని 30 ఏళ్ల నుంచి నేటికీ కొనసాగిస్తున్నారు. వినాయక చవితికి వారం రోజుల ముందు నుంచే నాణ్యమైన చెరువు మట్టిసేకరించి ఒక్క అడుగు ఉన్న సుమారు 100 నుంచి 200లకు పైగా వినాయకుల ప్రతిమలు తయారుచేసి విక్రయిస్తున్నారు. గ్రామంలో ఎక్కువ మంది ఈ మట్టివినాయకులనే వినియోగిస్తున్నారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వారు పర్యావరణ పరిరక్షణ పాటుపడున్నారు.



రాజాపేటలో మట్టివినాయకుల ప్రతిమలు తయారు చేస్తున్న సోదరులు





నాని, శ్రీనివాస కాలనీ, నల్లగొండ



నీలా వంశీ, సూర్యాపేట



కె. రాము, తాటికోల్, నల్లగొండ జిల్లా

సెల్ఫీ.. with గణేశా..





మిర్యాల గూడలో ప్రత్యేక అలంకరణలో మట్టి విగ్రహం



లక్ష్మీవెంకట్, చివ్వెంచర్ల, సూర్యాపేట జిల్లా



ఎం. భద్రినాథ్, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా



కంభంపాటి సతీశ్, చిట్యాల, నల్లగొండ జిల్లా



సంధ్య, సూర్యాపేట



పక్కవారు కష్టాల్లో ఉంటే పట్టించుకునేది మనిషితత్వం.. అదే మానవ మనుగడకు జీవనాధారమైన ప్రకృతికి విపత్తు కలుగుతుంటే చూస్తూ ఊరుకోమంటున్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు పర్యావరణ ప్రేమికులు. రసాయనాల జోలికి పోకుండా, పర్యావరణానికి మేలు చేసే మట్టి గణేశ్ విగ్రహాలను తామే స్వయంగా తయారు చేసుకుని పూజిస్తున్నారు. మట్టి గణేశా! మనసా స్మరామి అంటూ వినాయకుడితో సెల్ఫీ దిగారు.



ప్రీతమ్‌చంద్ర, రెడ్డికాలనీ



మునుగోటి రామకృష్ణ, గాంధీనగర్, నల్లగొండ



ఫ్రెండ్స్ యూత్, మామిళ్లగూడెం, మోతె, సూర్యాపేట జిల్లా



నేత యూత్ అసోసియేషన్, పద్మానగర్, నల్లగొండ


శ్రవణ్‌కుమార్, నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా


వాకిటి నరేశ్, ఆమనగల్లు గ్రామం, వేములపల్లి మండలం, నల్లగొండ జిల్లా






బ్రాడ్స్ అసోసియేషన్,
బోయవాడ, నల్లగొండ


పెరుమాళ్ల రజిత, సూర్యాపేట


వనపర్తి లాస్య, మిర్యాలగూడ


బి. అభిలాష్, నయానగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా

కొత్తపల్లి మమత, జాలూరు గ్రామం, భూదాన్ పోచంపల్లి మండలం యాదాద్రిభువనగిరి




వెంకటేశ్,
నడిగూడెం,
సూర్యాపేట జిల్లా


, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా


వెంకటసాయిక్రిష్ణ, నాగార్జున సాగర్, నల్లగొండ జిల్లా


లక్ష్మీకళ, కోదాడ, సూర్యాపేట జిల్లా


పుష్పలత, మోత్కూరు, యాదాద్రిభువనగిరి జిల్లా


వడ్డేపల్లి మహాలక్ష్మీ, నెహ్రూగంజ్, నల్లగొండ


శివకుమార్, దేవరకొండ



పర్యావరణం.. 'హితసయోధ్య' అభిమతం



మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్న సంస్థ సభ్యులు

కోదాడ : పర్యావరణ హితానికి ఆ యువకులు చేస్తున్న కృషి ఎంతో అభినందించదగినది. ఐదేళ్లుగా స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేయడం వారి ప్రత్యేకత. కోదాడ పట్టణానికి చెందిన హిత సయోధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సంవత్సరం కోదాడలోని అనంతగిరి రోడ్డులో, మున్సిపల్ కార్యాలయం వద్ద వీరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఇక విగ్రహాల ను భక్తులు తీసుకునిపోవడానికి ప్లాస్టిక్ కవర్లు కాకుండా జనపనార సంచులను అందజేసి పర్యావరణ పరిరక్షణ కోసం సంస్థ నిర్వాహకులు ఎంత కృషి చేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

మహాశిల్పులు

దేవతామూర్తుల విగ్రహాలకు తమ అద్భుతమైన కళతో ప్రాణం పోస్తున్న ఆ కళాకారులు నిజంగా మహాశిల్పులే. చెరువుమట్టితో పాటు కొబ్బరిపీసు, గడ్డిని వినియోగించి అందమైన విఘ్నేశ్వర ప్రతిమలను తయారు చేస్తున్నారు. వీటికి రంగురంగుల రంగులు అద్ది ఔరా అనిపించేలా తీర్చిదిద్దుతున్నారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు సమీపంలో సుమారు 15 కుటుంబాలు విగ్రహాల తయారీనే జీవనాధారంగా మార్చుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే..

- అద్భుతమైన కళతో గణేశ్ విగ్రహాల తయారీ
- సూర్యాపేటలో 25 ఏళ్లుగా ఇదే వృత్తిలో 15 కుటుంబాలు
- ఏటా వందల సంఖ్యలో విగ్రహాల విక్రయం
- ప్రభుత్వం ప్రోత్సహిస్తే మట్టి విగ్రహాలు తయారు చేస్తామంటున్న కళాకారులు

సూర్యాపేట : ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన 15 కుటుంబాలు సూర్యాపేట జిల్లాకేంద్రంలో సుమారు 25 ఏళ్లుగా విగ్రహాల తయారీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా రాజస్థాన్‌లో వివిధ ఆకృతుల్లో విగ్రహాల తయారీకి శిక్షణ పొందారు. ఈ శిక్షణలో నైపుణ్యం సాధించిన కళాకారులు వందలాది విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వలసొచ్చిన వీరు గూడు కోసం ఖమ్మంక్రాస్ రోడ్డులో విజయవాడ వైపు వెళ్లే దారిలోని ఖాళీ స్థలాలను కిరాయికి తీసుకున్నారు. ఈ ప్రాంతాల్లో కుటుంబాలు నివాసం ఉండేందుకు డేరాలు వేసుకోవడంతో పాటు విగ్రహాల తయారు కోసం షెడ్లను నిర్మించుకున్నారు. విగ్రహాలకు ఒక రూపం ఇవ్వడంతో పాటు వివిధ రకాల రంగులతో సుందరంగా తీర్చిదిద్దే పనిలో కుటుంబంలోని భార్యభర్తలతో పాటు వారి పిల్లలు భాగస్వాములు అవుతున్నారు. విగ్రహాలకు రంగులు అద్దే సమయంలో అదనంగా కూలీలకు పని కల్పించి ఉపాధి చూపుతున్నారు. ఈ కుటుంబాల్లో చిన్నారులు సైతం తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ విగ్రహాల తయారీలో నిమగ్నమవుతున్నారు. ఇలా విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకు, రంగులకు పోగా సంవత్సరానికి ఒక్కో కుటుంబం రూ.60 నుంచి రూ.70 వేల ఆదాయాన్ని పొందుతుంది. రానురాను పీఓపీ విగ్రహాల ఏర్పాటుపై ప్రజలకు మోజు తగ్గుతుండడం.., ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీని ప్రోత్సాహిస్తున్నందున వాటి తయారీలో తమను భాగస్వామ్యం చేసి ఆర్థికంగా చేయూతనివ్వాలని వారు కోరుకుంటున్నారు.



ఆర్థికంగా చేయూతనివ్వాలి

25 ఏళ్లుగా వినాయక విగ్రహాల తయారీ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం కోరుతున్న విధంగా మట్టి విగ్రహాలు తయారు చేసి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. విగ్రహాల తయారీకి ప్రభుత్వ స్థలం ఇవ్వాలి. కేటాయించాలి.

- వెంకటేశ్వర్లు, విగ్రహాల తయారీదారుడు



రాజస్థాన్‌లో శిక్షణ పొందాం

విగ్రహాలను వివిధ ఆకృతుల్లో తయారు చేసేందుకు రాజస్థాన్‌లో ప్రత్యేక శిక్షణ పొందాం. 15 ఏళ్లుగా అందమైన వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నా. భక్తులు కోరుకున్న ఆకారంలో విగ్రహాలు తయారు చేస్తున్నాం.

- బాలాజీ, విగ్రహాల తయారీదారుడు



తుర్కపల్లి (ఆలేరు) : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన స్వర్ణకారుడు యెల్లోజు ఆగాచారి ప్రతి ఏటా మట్టి వినాయక విగ్రహాలనే తయారు చేస్తున్నాడు. వినాయక చవితి వచ్చిందంటే ఊరంతా విగ్రహాల కోసం వీరి కుటుంబం మీదే ఆధారపడతారు. చవితి పండుగకు పది రోజుల ముందుగానే అన్ని పనులు మానుకుని కేవలం గణేశ్ మట్టి విగ్రహాలను తయారు చేసి గ్రామస్తులకు విక్రయిస్తున్నాడు.

తాత, తండ్రి బాటలోనే..

ఆగాచారి నాన్న రామలింగం, తాత ఆగమయ్య కూడా వినాయక నవరాత్రులు వస్తే మట్టిని తెచ్చి విగ్రహాలు తయారు చేసి గ్రామంలో విక్రయించేవారు. ఆయన కాలంలో రంగుల వినాయకులు రాజ్యమేలుతున్నా రామలింగం చేసే వినాయకులకు మంచి గిరాకీ ఉండేది. రంగుల వినాయకుల వల్ల పర్యావరణానికి హానితలపెట్టిన వారమవుతామని భావించి, వారు మట్టి విగ్రహాలనే తయారు చేస్తున్నారు. చేసిన విగ్రహాలకు ఎటువంటి ధర ప్రకటించరు. వారికి ఏమిచ్చినా తీసుకుంటుండడం గమనార్హం.



విగ్రహాన్ని తయారు చేస్తున్న ఆగాచారి

మూడు తరాల నుంచి మట్టి విగ్రహాలే..

మూడు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు



మా తాత, తండ్రి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి గ్రామంలో విక్రయించేవారు. పర్యావరణాన్ని కాపాడాలని ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా విగ్రహాలను తయారు చేసేవారు. వారి బాటలోనే మేము కూడా నడుస్తున్నాం. ఎంత పని ఉన్నా మూడు రోజుల ముందు నుంచే మట్టి విగ్రహాల తయారీలో తలమునకలవుతాం. చెరువు నుంచి మట్టి తెచ్చుకుని దాన్ని పట్టి, మరసటి రోజు నానబెట్టి, బాగా నానిన తర్వాత వినాయక చవితి రోజు ఉదయం విగ్రహాలను తయారు చేస్తాం. ప్రస్తుతం 50 విగ్రహాలు తయారు చేస్తాం. కోరుకున్న వారి ఇంటికి మేమే చేరుస్తాం. కొంతమంది ఇంటికి వచ్చి తీసుకెళ్తున్నారు.

- యెల్లోజు ఆగాచారి, తుర్కపల్లి



గణేశ్ విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు

చికిత్స పొందుతూ మహిళ మృతి


మృతురాలు లక్ష్మి

హుజూర్‌నగర్ రూరల్ : కుక్కకాటుకు గురై చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని వేపల సింగారంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్నపంగు లక్ష్మి (55)ను ఈ నెల 4న గ్రామంలో పిచ్చికుక్క కరించింది. ఆమెను వైద్యశాలకు తరలించి చికిత్స చేయించి ఇంటికి తీసుకువచ్చారు. ఇటీవల మళ్లీ అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని సర్పంచ్ కె. జయరాజ్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కోరారు.

అధికారికంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ స్వాతంత్య్ర దినమైన (విమోచన దినం) సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడారు. భారత దేశానికి ఆగస్టు 1947లో స్వాతంత్య్రం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17 స్వాతంత్య్ర వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న నేటి సీఎం కేసీఆర్ ఆ డిమాండ్‌ను మరువడం దారుణమన్నారు. సెప్టెంబర్ 4న తిరుమలగిరిలో బండి యాదగిరి స్మారక స్థూపం ఆవిష్కరణకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ యహాజరవుతారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, అయోధ్య, జీడీ భిక్షం, వెంకన్న, దీన్‌దయాల్, జయచందర్, సుభాష్‌రెడ్డి, యాదగిరి, అబ్బాస్, సోమయ్య పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి


మదర్ థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : నోబెల్ శాంతి బహుమతి అవార్డు గ్రహీత మదర్‌థెరిస్సా జయంతిని హోప్ స్వచ్ఛంద సేవా సమితి, ఆలిండియా దళిత క్రైస్తవ సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోనిజవహర్ బాలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత క్రైస్తవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెజెఉదయ్‌బాబు, వైఎస్సాఆర్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎజాజ్, కొండ రవి, బాలు, యాదగిరి, గుద్దేటి కిరణ్, సుధాకర్, హోప్ స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షుడు దైద వెంకన్న, మున్సిపల్ కోఆప్షన్‌మెంబర్ స్వరూపారాణి, అనిత, బండి రాధాకృష్ణారెడ్డి, గౌతమి, నిరోష, అనూష, మమత, సుమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

సూర్యాపేట : పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన సీనియర్ సభ్యులు వెంపటి యాదేశ్వరరావు, అంగిరేకుల నాగార్జున్, శ్రీరంగం గణేష్ తెలిపారు. అధ్యక్షుడిగా సయ్యద్ సలీం, ఉపాధ్యక్షుడిగా గోపగాని వెంకటనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల వేణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కట్టా రవితో పాటు సభ్యులుగా గవ్వా కేశవరెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్‌రావు, చెవిటి వెంకన్న, తోట శ్యాంప్రసాద్, బత్తిని వెంకటేశ్వర్లు, బైరు వెంకన్నగౌడ్, అబ్దుల్ రహీం ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ ఎన్నికలో 325 మంది సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వేణారెడ్డి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు క్లబ్ ఆదాయ వ్యయాల గురించి పని కట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారి మాటలు నమ్మవద్దన్నారు.

బూటకపు కమిటీలతో గందరగోళం


సమావేశంలో పాల్గొన్న క్లబ్ అపెక్స్ కమిటీ సభ్యులు

సూర్యాపేట : బూటకపు కమిటీలతో గందరగోళం సృష్టిస్తోన్న కొందరు స్వార్థపరులు సూర్యాపేట పబ్లిక్ క్లబ్ గౌరవాన్ని దిగజారుస్తున్నారని క్లబ్ అపెక్స్ కమిటీ సభ్యులు గన్నారెడ్డి, బొల్లెద్దు దశరథ, పెద్దిరెడ్డి గణేష్, శనగాని రాంబాబు, పబ్బా నాగేశ్వర్‌రావులు ఆరోపించారు. శనివారం క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించుకుని క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగిందని ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సెప్టెంబర్ 3న ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్య, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, పుట్ట కిశోర్, పాటి నాగిరెడ్డి, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, నర్సయ్యయాదవ్, లింగయ్య యాదవ్, బి.రాజా, కౌన్సిలర్లు గండూరి రమేష్, తాహేర్‌పాషా పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెంది గతంలో ప్రభుత్వం నుంచి వ్యవసాయ భూమి అస్సైన్‌మెంట్ పట్టా పొంది కాస్తులో ఉన్న వారు ఆ భూమికి నీటి వసతి కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల రైతులు సంబంధిత ధ్రువ పత్రాలతో షెడ్యూల్ కులాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

భూ విక్రయానికి కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలి

జిల్లాలో భూమి లేని షెడ్యూల్ కులాల కుటుంబాలకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి పంపిణీ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా భూమి కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిందని.. ఇందుకుగాను వ్యవసాయ యోగ్యమైన భూములను విక్రయించేందుకు ఆసక్తి గల రైతులు మండల తహసీల్దార్, ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, షెడ్యూల్ కులాల కార్యాలయాల్లో సంప్రదించాలని జేసీ సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భూమి అమ్మడానికి సిద్ధంగా ఉన్న రైతులు పట్టా పాసుపుస్తకం, టైటిల్ డీడీలతో సంప్రదించాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్ : సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం అన్నీ స్థాయిల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకటనర్సమ్మ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తు చేయగోరు ఉపాధ్యాయులు 15 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసి ఉండాలన్నారు. దరఖాస్తులను సోమవారం సాయంత్రం 5 గంటలలోపు మండల విద్యాశాఖ అధికారులకు అందజేయాలని కోరారు.

31లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 2017–18 ఉపకార వేతనాలకు గాను ఈ నెల 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అధికారి దయానందరాణి, వెనుకబడిన తరగతుల అధికారి నరేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి గడువు పొడగింపు ఉండదని తక్షణమే ఉపకార వేతనాలు దరఖాస్తు చేసుకొన దరఖాస్తు ఫారాలను సంబంధిత కార్యాలయంలో అందించాలని కోరారు.

‘సెలవు దినాన్ని’ విజయవంతం చేయాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ (సూర్యాపేట) : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామూహిక సెలవు దినం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించడం కోసం ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు ప్రకటించి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.వెంకన్న, రమేష్, ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎన్.సత్యనారాయణ, మెంచు వెంకన్నగౌడ్, వరలక్ష్మి, టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

‘టీఆర్‌ఎస్’.. రైతు వ్యతిరేక ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ (సూర్యాపేట) : టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణగూడెంలో నా తాల జానకిరాంరెడ్డి అనారోగ్యం తో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఊరుకొండ రాధాకృష్ణ, భార్గవ్, విజయ్‌కుమార్‌రెడ్డి, రంగయ్య, దేవయ్య, రహీమా, మైసయ్య, లచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా శీలం శ్రీను



హుజూర్‌నగర్ : మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన శీలం శ్రీను ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం సూర్యాపేటలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1998 నుంచి సంఘంలో జిల్లా, రాష్ట్ర కమిటీల్లో పని చేసి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. కాగా శీలంశ్రీను ఎన్నికతోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా స్థానిక నాయకులు చింతకాయల వెంకన్న, సంపంగి సైదులు, వెంకటేశ్వర్లు, సముద్రం ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల ఆ సంఘం నాయకులు నాగేందర్, మల్లయ్య, సాంబయ్య, నర్సయ్య, వీరస్వామి, వీరయ్య, నాగేశ్వరరావు,వెంకటేష్, రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. శాలువా కప్పి సన్మానించారు.

వీఆర్‌ఓపై సస్పెన్షన్ వేటు

ఆత్మకూర్(ఎస్) (సూర్యాపేట) : ఫోర్జరీ సంతకాలతో రైతులకు నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు అంటగట్టిన వీఆర్‌ఓను సస్పెండ్ చేశారు. మండల పరిధిలోని మక్తాకొత్తగూడెం వీఆర్ఓ శ్రీనివాస్ శెట్టిగూడెం, బొప్పారం, మక్తాకొత్తగూడెం గ్రామాల్లో పలువురు రైతులకు ఫోర్జరీ సంతకాలతో నకిలీ పాసుపుస్తకాలు ఇచ్చి డబ్బులు వసూళ్లు చేశారు. ఈ విషయమై 20 రోజుల క్రితం పలువురు రైతులు తహసీల్దార్‌కు ఫిర్యాధు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులు విచారణ నిర్వహించి జిల్లా అధికారులకు నివేదిక పంపించారు. దీంతో కలెక్టర్ సురేంద్రమోహన్ స్పందించి వీఆర్‌ఓను శనివారం సస్పెండ్ చేసినట్టు ఉత్తర్వులు జారీ చేశారని తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

29న క్రీడా పోటీలు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) :

ఈ నెల 29న జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 14 నుంచి 17 సంవత్సరాలలోపు జిల్లాలోని బాల, బాలికలకు అథ్లెటిక్స్, 17 నుంచి 19 సంవత్సరాల బాలురకు జిల్లాస్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 29న ఉదయం 9 గంటలకు వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

వెండితెర



నవ్య	అర్జున్‌రెడ్డి
కిశోర్	వివేకం
తేజా మూవీమ్యాక్స్	జయ జానకి నాయక
అలంకార్	వీఐపీ – 2
తిరుమల (వీఆర్‌డీఆర్ సినిమాస్)	ఫిదా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్న డేగల జనార్దన్, నాయకులు

భానుపురి : మార్క్సిస్టు మేధావి, వ్యవసాయ రంగ పరిశోధకుడు విసవరం మోహన్‌రెడ్డి సంతాపసభను ఈ నెల 29న పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న మోహన్‌రెడ్డి మిత్రమండలి కన్వీనర్ డేగల జనార్దన్, సభ్యులు ధర్మార్జున్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సంతాపసభ కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండారి ప్రభాకర్, గట్ల రమాశంకర్, పుల్లన్న, జానిమియా, యాదగిరి, మధుకర్, మౌలానా పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న ఏకదంతుడు

- వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు
- రెండోరోజు కొనసాగిన పూజలు
- తాళ్లగడ్డలో పాల్గొన్న డీఎస్పీ సునితామోహన్
- ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచన



తాళ్లగడ్డ : మట్టి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న డీఎస్పీ సునితామోహన్

తాళ్లగడ్డ :

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూర్యాపేట డీఎస్పీ సునితామోహన్ కోరారు. తాళ్లగడ్డలోని సూర్యాపేట డీఎస్పీ కార్యాలయం ఎదుట నెలకొల్పిన బంకమట్టి విగ్రహానికి టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కక్కిరేణి నాగయ్యగౌడ్‌తో కలిసి ఆమె శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరు కూడా విగ్రహాల వద్ద డీజే సౌండ్స్ పెట్టకూడదని పేర్కొన్నారు.

సూర్యాపేట మండలంలో..

సూర్యాపేటరూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వినాయక విగ్రహాలు నెలకొల్పారు. ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గాంధీనగర్‌లో ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా బధిరుల పాఠశాలతో పాటు ఆయా గ్రామాల వద్ద నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.

చివ్వెంల మండలంలో..

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం వినాయరక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్పగిరియశోద సర్పంచ్‌లు ధరావత్ లతరాజు. గొగుల యల్లమ్మ, అనంతుల వెంకటమ్మ, కనగాల శారద దేవి, జాటోతు అంబాలి హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) మండలంలో..

ఆత్మకూర్(ఎస్) : మండల వ్యాప్తంగా వాడవాడలా శుక్రవారం గణపయ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ప్రభుత్వం సరఫరా చేసిన మట్టి విగ్రహాలను అన్ని గ్రామపంచాయతీల్లో రెవెన్యూ సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 123 విగ్రహాలను నెలకొల్పారు. ఇందుకు గాను మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

పెన్‌పహాడ్‌లో..

పెన్‌పహాడ్ : మండల వ్యాప్తంగా శుక్రవారం గణపయ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. మారేడు, ఉత్తరేణి, వావిలాకు, గరక, జిల్లేడు మొదలగకు పత్రాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలుగావించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





సూర్యాపేట రూరల్ : బధిరుల పాఠశాలలో వినాయడి వద్ద పూజలు, చివ్వెంల : ఖాసీంపేటలో..



పెన్‌పహాడ్ మండలం అనంతారంలో స్థానికుల పూజలు

న్యూస్ బాక్స్

మొక్కల పెంపకం అందరి బాధ్యత



మొక్క నాటుతున్న ఎంపీపీ జానయ్యయాదవ్

సూర్యాపేటరూరల్ : మొక్కల పెంపకం అందరి బాధ్యత అని సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం గ్రీన్ డేలో భాగంగా జనగాం క్రాస్‌రోడ్డులోని వెంకటేశ్వర టౌన్ షిప్‌లో మొక్కలు నాటి నీళ్లు పోసి మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, వ్యవసాయ భూముల్లో విరివిరిగా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాటి నాగిరెడ్డి, వంశీధర్‌రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, షేక్ రఫీ, జక్కలి సైదులు, బానోతు కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ఆత్మకూర్(ఎస్) : కాంట్రీ బ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యూఎస్‌పీసీ జిల్లా నాయకుడు పేరం ముత్తయ్య అన్నారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా వాల్‌పోస్టర్‌ను శనివారం మండల పరిధిలోని నెమ్మికల్లు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించి మాట్లాడారు. ధర్నాకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటయ్య, సీహెచ్ రమేష్, ఎం.శ్యాంకుమార్, జి.జానయ్య, పి.నర్సయ్య, పి.కోటయ్య, బి.రాధాక్రిష్ణ, సీహెచ్ యాదగిరి, నవీన్‌రెడ్డి, అనసూయ, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

పేరు : ఉస్మాన్
అంశం : భోజన మెనూ
హోదా : ఎస్సీ హాస్టల్ వార్డెన్



ఆత్మకూర్ (ఎస్) :

ప్రశ్న : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు.?

జవాబు : హాస్టల్‌లో ప్రస్తుతం 85 మందికి అడ్మిషన్ పొందారు.

ప్రశ్న : విద్యార్థులకు భోజనంలో గుడ్డు పెడతారా.?

జవాబు : వారానికి ఆరు సార్లు కోడిగుడ్లు, ఆరుసార్లు పండ్లు పెడుతున్నాం.

ప్రశ్న : ఇంకా ఏమేం ఇస్తారా.?

జవాబు : సాయంత్రం పూట స్నాక్స్ ఇస్తాం. ప్రతి ఆదివారం మధ్యాహ్నం చికెన్ పెడతాం.

ప్రశ్న : ప్రభుత్వం నోట్ పుస్తకాలు సరఫరా చేసిందా లేదా?

జవాబు : నోట్‌పుస్తకాలు వచ్చాయి. విద్యార్థులకు అందించాం.

ప్రశ్న : ఇంకా ఏమి రావాలి.?

జవాబు : విద్యార్థులకు ప్రభుత్వ పరంగా బెడ్‌షీట్లు, ట్రంక్‌పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కాస్మోటిక్ చార్జీలు రావాలి.

ప్రశ్న : విద్యార్థుల చదువు పట్ల తీసుకుంటున్న చర్యలు ఏమిటీ?

జవాబు : ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం హాస్టల్ ఆవరణలో స్టడీ అవర్ నిర్వహిస్తున్నాం.

ప్రశ్న : హాస్టల్‌లో సిబ్బంది సరిపడా ఉన్నారా.?

జవాబు : నైట్ వాచ్‌మెన్, వర్కర్లు సరిపడా లేరు. హాస్టల్‌కు రావడానికి దారి సక్రమంగా లేదు. వర్షం వస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతి విద్యార్థికి ఎంఆర్ టీకా వేయించాలి

సూర్యాపేట :

లయన్స్‌క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సూర్యాపేట ఆధ్వర్యంలో శనివారం కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తిక్లబ్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతి మాట్లాడుతూ తల్లీదండ్రులు తమ పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తన్నీరు ప్రమీల, వర్ధెల్లి పద్మలీల, బండి రాధాక్రిష్ణ, వెన్న కవిత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.





మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్సీ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK
POs, Clerks
Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి
మ్యాథమెటిక్స్
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

- hippo
- bridge
- forest
- finger
- dragon
- bicycle
- cricket
- booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు




అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ఆకాశంలో కనువిందు చేసిన ఈ దృశ్యం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆవిష్కృతమైంది. మినీ ట్యాంకుబండ్‌గా మారుతున్న స్థానిక సద్దల చెరువు ప్రాంతంలో అరగంట వ్యవధిలో ఆకాశంలో కారుమబ్బులు కమ్మాయి. వెంటనే నీలవర్ణంలోకి మారిన ఆకాశం ఆ తర్వాత ఎర్రబడ్డది. చివరకు స్వర్ణశోభితమై చెరువులో ఆ ప్రతిబింబం కనిపిస్తూ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



ఆకాశం.. స్వర్ణశోభితం

చీరల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్‌పీ సింగ్, పాల్గొన్న కలెక్టర్, అధికారులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ కానుకగా రాష్ట్రవ్యాప్తంగామహిళలకు చీరలు పంపిణీ చేస్తుందని, ఇందుకోసం జిల్లాలలోని అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక 1,14,55,980 చీరలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని తెలిపారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు చీరలను అందించాలని పేర్కొన్నారు. టెస్కో ద్వారా అన్ని జిల్లాలకు చీరలను పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా పౌరసరఫరా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గ్రామాల వారీగా, వార్డుల వారీగా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అన్ని జిల్లాల్లో చీరలను నిల్వ చేసేందుకు ఆగస్టు 31 వరకు గోదాంలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు చీరల పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ పండుగకు చీరలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలో 609 రేషన్ దుకాణాలలో 3,51,935 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, చీరల నిల్వకు 4 గోదాంలను ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి యాదిరెడ్డి, జిల్లా పౌరసరఫరా అధికారి అనురాధ, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి రాంప, మున్సిపల్ కమిషనర్ వడ్డే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు విజ్ఞాన సదస్సు

సూర్యాపేట క్రైం : నిరుద్యోగ యువత, విద్యార్థుల కోసం విద్యా నిపుణులైన వారితో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ జె.పరిమళహన నూతన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ పరీక్షలకు, ఇంటర్వ్యూలకు ఎలా సిద్ధమవ్వాలి అనే అంశంపై ఈ సదస్సు ద్వారా అవగాహన కల్పించనున్నామని పేర్కొన్నారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసు కార్యక్రమంలో భాగంగా ప్రజామిత్ర పోలీసు ఆధ్వర్యంలో ఈ సదసున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు టి.వివేక్ పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

సూర్యాపేట : గ్రీన్‌క్లబ్ సహకారంతో ఎమ్‌ఎమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అలంకార్ థియేటర్ వద్ద మట్టి విగ్రహాలను కలెక్టర్ సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, చెరువుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను నెలకొల్పాలని కోరారు. మున్సిపాలిటీ, స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముప్పారపు నాగేశ్వర్‌రావు, గ్రీన్‌క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, సెక్రటరీ మొరిశెట్టి యోగి, అనంతుల హేమ, నూక రవి, బ్రహ్మాండ్లపల్లి శివ, మొరిశెట్టి శ్రీను, పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా క్రాంతికుమార్‌రెడ్డి

మోత్కూరు : రెడ్డి జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మోత్కూరు మండల కేంద్రానికి చెందిన కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డిని నియామకంచేస్తూ ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శనివారం కాంత్రికుమార్ విలేకరులతో మాట్లాడుతూ రెడ్డి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

'యాదాద్రి' ఆలయంలో నిత్య పూజలు



ఆలయంలో సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం స్వామి, అమ్మవార్లకు నిత్య కైంకర్యాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా తులసీ అర్చన, సుదర్శనహోమం, నిత్యకల్యాణం, సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. పంచసూక్తాలతో, వేదమంత్రాలతో వెండిజోడు సేవలను వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించారు. పట్టువస్త్రాలను ధరింపజేశారు. అలాగే వేకువజామున స్వామి అమ్మవార్లకు ఆరాధన, బాలబోగం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, అర్చకులు, కాండూరి వెంకటాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కాండూరి శ్రీనివాసాచార్యులు, అధికారులు రఘు, వెంకటేశ్వర్లు, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ పరవళ్లు



భట్టుగూడెం వద్ద పొంగుతున్న మూసీ



వలిగొండ వద్ద...

హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ఉప్పొంగిన మూసీలో విషతుల్యమైన నురగలు జిల్లాను ముంచెత్తాయి. బీబీనగర్, వలిగొండ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది.

- సాక్షి యాదాద్రి/బీబీనగర్/వలిగొండ



బీబీనగర్ మండలం భట్టుగూడెం వద్ద మూసీ ప్రవాహం



హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం సర్వారం నుంచి సీతారాంపురం మధ్యలో వాగుపై నిర్మిస్తున్న వంతెన డైవర్షన్ రోడ్డు వరద నీటికి కొట్టుకు పోయింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.

- ఫొటోపంపినవారు : రామానుజరెడ్డి, సర్వారం



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

'అద్దె' అవస్థలు



అంగన్‌వాడీ టీచర్లను కేంద్రాల అద్దె భారంగా మారింది. నెలనెలా అద్దెలను విడుదల చేయాల్సిన ప్రభుత్వం 15 నెలలైన పట్టించుకోవడం లేదు. దీంతో గృహ యజమానులు టీచర్లను అద్దె కోసం వేదిస్తున్నారు. కేంద్రాల చుట్టూ నిత్యం తిరుగుతుండడంతో అప్పులు చేసి మారి కొంతమంది అద్దెలు చెల్లిస్తున్నారు.

- గరిడేపల్లి

- అంగన్‌వాడీ కేంద్రాలకు అందని కిరాయిలు
- పేరుకుపోయిన 15 నెలల బకాయిలు
- ఆందోళనలో అంగన్‌వాడీ టీచర్లు

మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీల పరిధిలో 62 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 14 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. అద్దె భవనాలకు రెండు గదులుంటే రూ.750, ఒక గది ఉంటే రూ.300 నుంచి రూ.500 వరకు ప్రభుత్వం అద్దె చెల్లిస్తోంది. అయితే గత 15 నెలలుగా అద్దె భవనాలకు నెలవారి బిల్లులు రావటం లేదు. దీంతో ఇంటి యాజమానులు అంగన్‌వాడీ కార్యకర్తలపై వత్తిడి తీసుకొస్తున్నారు. కొంత మంది టీచర్లు వారి వత్తడికి తట్టుకోలేక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ అద్దెలు చెల్లిస్తున్న ఘటనలు మండలంలో ఉన్నాయి. ప్రభుత్వం రూ.వేలకోట్ల నిధులు విద్య కోసం ఖర్చు చేస్తున్నప్పటికి ఇటువంటి చిన్న చిన్న బిల్లులు సకాలంలో అందించకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు.

సౌకర్యాలు సగమే..

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం కోడిగుడ్లు, పౌష్టికాహారం, బియ్యంతో పాటు పలు రకాల వస్తువులు అందిస్తోంది. గర్భిణులు, విద్యార్థులు కేంద్రాల్లోనే భోజనం చేయాల్సి వస్తుంది. చిన్నారులు ఆటలాడుకోవడానికి అనువైన స్థలం అవసరం. అయితే అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాల్లో ఇలాంటి వసతులు కొంతమేరే ఉన్నాయి. పౌష్టికహారం స్టోరేజీతోపాటు పిల్లులు, గర్భిణులు కూర్చోవడానికి స్థలం సరిపోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అద్దె భవనాలకు బకాయిలను విడుదల చేయడంతోపాటు కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

త్వరలో బిల్లులు చెల్లిస్తాం..



అద్దె భవనాల కిరాయిల చెల్లింపులో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. దీని వల్ల అంగన్‌వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వం ఇప్పటికే 9 నెలల బిల్లులు మంజూరి చేసింది. త్వరలోనే చెల్లిస్తాం. సమస్యలు తొలగిస్తాం.

- కొలిశెట్టి అన్నపూర్ణ, సూపర్‌వైజర్

న్యూస్ బాక్స్

భూములు అప్పగించేంత వరకూ ఆందోళన



దీక్ష చేస్తున్న రైతులు

మఠంపల్లి : మఠంపల్లి సమీపంలోని ఒక పరిశ్రమ ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న తమ భూములను అప్పగించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని స్థానిక దళిత రైతులు ఏసుమళ్ల గోపయ్య, మామిడి జాకోబ్, ముక్కంటిలు తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు నిర్వహిస్తున్న నిరసన దీక్ష నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయకపోతే నిరసన దీక్షను ఉధృతం చేస్తామన్నారు. వారి దీక్షలకు నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు రెడపంగు పెద వెంకటేశ్వర్లు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ, వెంకటయ్య, సైదమ్మ, తిరుపతమ్మ, శాంతమ్మ తదితరులున్నారు.

50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మఠంపల్లి : మండల కేంద్రంలోని శౌరినగర్‌లోని ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన 50 క్వింటాళ్ల (100 బస్తాలు) పీడీఎస్ బియ్యాన్ని సీఐ వరాల నర్సింహారెడ్డి, ఎస్ఐ జానయ్యలు శనివారం సాయంత్రం దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమ బియ్యం నిల్వ విషయమై వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన తవనం శ్రీనివాసరెడ్డి ఇంట్లో లభించాయని చెప్పారు. ఆయన పలువురు రేషన్ డీలర్ల సహకారంతో ఈ బియ్యాన్ని అక్రమ రవాణా కోసం నిల్వ చేసినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తెలిందని వెల్లడించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలి

నేరేడుచర్ల : కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి నుంచి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 28న సీపీఎం ఆధ్వర్యంలో సాగర్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నగేష్, తిరుపతయ్య, మీనయ్య, సంపత్, యాదగిరి,హాఫీజ్, పఠాన్ జాని పాల్గొన్నారు.

సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మె



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరిరావు

హుజూర్‌నగర్ : షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీఓల కాలపరిమితి దాటినా టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 19న సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాదగిరిరావు తెలిపారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన కృష్ణపట్టె ఏరియా సిమెంట్ క్లస్టర్‌కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మన తెలంగాణ, మన కార్మికులు అని గొప్పలు చెప్పుకుంటూ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల సర్వీస్‌లను రెగ్యులర్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వెంటనే సిమెంట్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రూ.18 వేలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు రోషపతి, నర్సింహ, వీరయ్య, నర్సిరెడ్డి, రమేష్, రాంబాబు, శ్రీను, అంకారావు, దావూద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పొలం గట్లపైన మొక్కలు పెంచాలి



మొక్క నాటుతున్న వైస్ ఎంపీపీ

హుజూర్‌నగర్ రూరల్ : రైతులు పొలం గట్లపైన మొక్కలు పెంచి లాభాలు గడించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోనుగంటి మధుసూధన్‌రెడ్డి అన్నారు. శనివారం లక్కవరంలో రైతులతో కలిసి పొలం గట్లపై మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఎర్రచందనం, శ్రీగంధం, టేకు తదితర మొక్కలను పొలం గట్లపైన పెంచుకోవచ్చని తెలిపారు. వీటి ద్వారా పర్యావరణ రక్షణతో పాటుగా రైతులకు మంచి ఆదాయం కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బొమ్మగాని సైదులు, లింగస్వామి, నర్సిరెడ్డి, జోజి ఉన్నారు.

పోలీసుల శాంతి ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నేరేడుచర్ల : గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలని కోరుతూ నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం పోలీసులు శాంతియాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజేలను అనుమతించమని తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి, ఏఎస్ఐ సాగర్‌రావు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలి



మఠంపల్లి : మండలంలో జరుగుతున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా మట్టపల్లి వద్ద కృష్ణానదిలో జరిగే నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని శాఖ లు కృషి చేయాలి. ఉత్సవ కమిటీలు ప్రత్యేక దృష్టితో పోలీసుల సహకారంతో వాహనాలకు సీరియల్ నంబర్లతో తరలివచ్చేలా చూడాలి.

-బాణోతు బాలునాయక్, బీజేపీ గిరిజనమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి

కొత్తగా విద్యుత్ లైన్లు వేయాలి



మఠంపల్లి : మండలంలోని రాంచంద్రాపురంతండా, భీమ్లాతండా, భోజ్యాతండా, కృష్ణాతండాల్లో పాత విద్యుత్ లైన్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు కొత్తగా విద్యుత్‌లైన్లు వేసి సమస్యను పరిష్కరించాలి.

-ఆంగోతు వాచ్యానాయక్, ఎంపీటీసీ, రామచంద్రాపురం తండా

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన హుజూర్‌నగర్

సాక్షి సూర్యాపేట

ఆదివారం | ఆగస్టు | 27 | 2017

సంక్షిప్తంగా..

పోటీ పరీక్షల పుస్తకాలు బహూకరణ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శాఖ గ్రంథాలయానికి పోటీ పరీక్షల కోసం రూ.10 వేల విలువైన పుస్తకాలను రైస్ మిల్లర్ గజ్జి ప్రభాకర్ శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మండవ వీరస్వామి మాట్లాడుతూ ఈ పుస్తకాలను నిరుద్యోగ యువకులు, గ్రంథాలయ పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

మఠంపల్లి : రాష్ట్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 28న సూర్యాపేటలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్.దామోదర్‌లు శనివారం తెలిపారు. సమావేశంలో ఆ సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఆర్. రామకృష్ణ, టి.కమల, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నేడు మంద కృష్ణ మాదిగ రాక

మఠంపల్లి : మండలానికి ఆదివారం (నేడు) ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక దేవభిక్షం మాదిగ తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రఘునాథపాలెంలో ఇటీవల మృతిచెందిన రాష్ట్ర అధికార ప్రతినిధి ఇరుగు పిచ్చయ్య తల్లి సంతాపసభలో మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు.

తహసీల్దార్‌కు ఘనసన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను వైస్ ఎంపీపీ కోనుగంటి మధుసూదన్‌రెడ్డి శనివారం స్థానికంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అంజలీపురంలో రేషన్ డీలర్‌ను నియమించాల్సిందిగా తహసీల్దార్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు మరో అవకాశం

మఠంపల్లి : మఠంపల్లిలోని టీఎస్‌మోడల్ స్కూల్‌ల్లో పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు, కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరేందుకు విద్యార్థులు తమ టీసీ తదితర సర్టిఫికెట్లతో నేరుగా మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని కోరారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నేరేడుచర్ల : కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనుబంధ సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ రాముకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రావుల సత్యం, సహాయ కార్యదర్శులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సింహాద్రి, పట్టణ కార్యదర్శి చిలకరాజు శ్రీను, వెంకట్, బండి చిన్న వెంకటరామయ్య, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి

- వాడవాడలా కొలువుదీరిన గణపయ్య
- నిత్యపూజలు అందుకుంటున్న లంబోధరుడు
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి



హుజూర్‌నగర్ : గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ /హుజూర్‌నగర్ రూరల్ /మఠంపల్లి /గరిడేపల్లి/ నేరేడుచర్ల : నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బొజ్జ గణపయ్య కొలువు దీరాడు. వాడవాడలా విఘ్నేశ్వరుని ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. గణనాథునికి ఉండ్రాళ్లతో నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. హుజూర్‌నగర్ వ్యవసాయ పరపతి సంఘం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీపార్వతీ రామలింగేశ్వరాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో వినాయకునికి ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ, తహసీల్దార్ పి.యాదగిరిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హుజూర్‌నగర్ : మహిళల కుంకుమ పూజలు



నేరేడుచర్ల : దిర్శించర్లలో..





మఠంపల్లి : మట్టపల్లిలో పూజలు చేస్తున్న ఈఓ, తహసీల్దార్ , గరిడేపల్లి : శివాలయం వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు

వర్షానికి కూలిన ఇంటిగోడ



హుజూర్‌నగర్ రూరల్ : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గోపాలపురంలోని ఒక ఇంటి గోడ కూలింది. అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటనలో కుటుంబ సభ్యులకు పెను ప్రమాదం తప్పింది. బాధితుడు కాల్వ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వర్షాలకు ఇంటి గోడ పూర్తిగా నానింది. కుటుంబసభ్యులతో కలిసి నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఇంటి గోడ ఒక్కసారిగా కూలింది. కూలిన ఆ గోడ బయటి వైపునకు పడడంతో ప్రమాదం తప్పింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

వర్షానికి నేలమట్టమైన ఇళ్లు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో గురువారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన మచ్చ వెంకటమ్మకు చెందిన ఇల్లు కూలింది. అయితే ఇల్లుకూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. ఇల్లు కూలి నష్టపోయిన తనకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.

అధిక పరీక్ష ఫీజులను నియంత్రించాలి

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లోని 6,7,8,9 తరగతి విద్యార్థులకు వసూలు చేస్తున్న కామన్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని టీఎస్ఎస్‌ఎఫ్ హుజూర్‌నగర్ ఇన్‌చార్జి ఇంజమూరి శ్రవణ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఎంఈఓ దశరథ నాయక్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఆయన వెంట టీఎస్ఎస్‌ఎఫ్ నాయకులు చింతిర్యాల శ్రీకాంత్ మురళీ, ప్రవీన్, నవీన్, రాజశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

మఠంపల్లి :మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో రూ.17 లక్షలతో నిర్మించనున్న సీఎస్ఐ చర్చి నిర్మాణానికి అసిస్టెంట్ బిషప్ రవీందర్ శనివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్, గ్రే గోల్డ్‌పరిశ్రమ అధికారి మద్ది శ్రీనివాసరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గాదె లూర్ధుమరెడ్డి, ఆదూరి కిషోర్‌రెడ్డి, గోపు ఆనందరెడ్డి, బోయపాటి ఆంతోనిరెడ్డి, జయభారత్‌రెడ్డి ఉన్నారు.

'పాత పింఛన్'ను పునరుద్ధరించాలి

మఠంపల్లి : సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో శనివారం స్థానికంగా పెన్షన్ విద్రోహదినం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

Zone Guide

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకన్న

హుజూర్‌నగర్ : పట్టణంలోని 5వ వార్డు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జడ వెంకన్నను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్ శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్, కలకుంట్ల రామయ్య, జాల గురవయ్య, పండ్ల హుస్సేన్‌గౌడ్, వెంకటేశ్వర్లు, వీరయ్య, రామరాజు, సైదులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో సాంఘిక నాటక ప్రదర్శనలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని మటన్ మార్కెట్ వీధిలో స్థానిక గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 29, 30 తేదీల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సాంఘిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణగౌడ్ శనివారం తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

గరిడేపల్లి : గడ్డిపల్లి ఆదర్శపాఠశాలలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియోట్ వరకు గంటల ప్రాతిపదికన బోధించడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ శనివారం విలేకరులకు తెలిపారు. తెలుగు, ఇంగ్లిషు సబ్జెక్టులు బోధించుటకు బీఈడీ, ఎంఈ తెలుగు, ఎంఈ ఇంగ్లిషు, టెట్ కలిగి ఉన్న వారు ఈ నెల 30లోగా ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రిన్సిపాల్‌కు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

రేపటి నుంచి గ్రామ సభలు

గరిడేపల్లి : ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులను ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 4 వరకు గ్రామసభలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీఓ బాల చందర్ సృజన్ శనివారం విలేకరుకు తెలిపారు. సర్పంచ్ ఎంపీటీసీ, ఎంపీడీఓ సంబంధిత బ్యాంక్ మేనేజర్ సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేసి తీర్మానాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

నేడు మసీద్ ప్రారంభోత్సవం

మేళ్లచెరువు : మేళ్లచెరువులో జల్సామే ఇఫ్తద మసీ ద్‌ను నేడు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు

ఇంటర్వ్యూ

పేరు : ప్రవీణ్

అంశం : సీసీ రోడ్ల నిర్మాణం

నగరపంచాయతీ ఏఈ, హుజూర్‌నగర్



ప్రశ్న : పట్టణంలో సీసీరోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయా.?

జవాబు: ప్రస్తుతం పట్టణంలో ఎక్కడా కూడా సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం లేదు.

ప్రశ్న : సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు ఏమైనా మంజూరయ్యాయా?

జవాబు: సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావాల్సి ఉంది.

ప్రశ్న : సబ్‌ప్లాన్ నిధులు ఏమైనా మంజూరయ్యాయా ?

జవాబు: ఎస్సీ, ఎస్టీవాడల అభివృద్ధికి రూ. కోటి 50 లక్షల సబ్‌ప్లాన్ నిధులు మంజూరు కావాల్సి ఉంది.

ప్రశ్న : 14వ ఆర్థిక సంఘం నిధులతో ఎటువంటి పనులు చేపట్టనున్నారు?

జవాబు: పట్టణానికి సుమారు రూ.2 కోట్లు 14వ ఆర్థికసంఘం నిధులు మంజూరు కానున్నాయి. వీటితో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు, శ్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపట్టనున్నాం.

ప్రశ్న : పట్టణంలో విద్యుత్ ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు ఎప్పుడు చేపడతారు?

జవాబు: విద్యుత్ వాడకం పొదుపునకు కేంద్ర ప్రభుత్వం మున్సిపాల్టీలకు ఎల్ఈడీ బల్బులు సరఫరా చేస్తుంది. అందుకు గాను పట్టణంలో సుమారు 2800 బల్బులు అవసరమని గుర్తించి ప్రతిపాదనలు పంపించాం.



కోదాడ : మునగాల మండలంలోని గణపవరం ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డులో ఒకరు రోడ్డుపై పశువులను కట్టి వేస్తున్నారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఫొటో పంపినవారు : గాయం సత్యనారాయణరెడ్డి, మునగాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

వీడనున్న గ్రహణం



అప్పు తెచ్చి నిర్మించుకున్న ఇల్లు

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులకు గ్రహణం వీడనుంది. మూడేళ్లుగా కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్న లబ్ధిదారుల నిరీక్షణ ఫలించనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవి నీతి జరిగిందని ప్రస్తుత టీఆర్‌ఎస్ ప్రభుత్వం వాటి బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయితే లబ్ధిదారుల అభ్యర్థన మేరకు సర్వే నిర్వహించిన ప్రభుత్వం నిజమైన అర్హులను గు ర్తించింది. వారందనికి బిల్లులు మంజూరు చేయడానికి సన్నద్ధం అవుతోంది.

- విడుదల కానున్న ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు
- మండలంలో 353 మంది లబ్ధిదారుల గుర్తింపు
- వివరాలను ఆన్‌లైన్ చేస్తున్న అధికారులు

మోతె:

మండలంలో మూడు దఫాల్లో వందల ఇళ్లు మంజూరయ్యాయి. అయితే వీటిల్లో కొన్ని పూర్తికాగా మరికొన్ని వివిధ దశల్లో నిర్మాణంలోనే ఉండగానే ప్రభుత్వం మారింది. దీంతో వాటికి బిల్లులు నిలిచిపోయాయి. అయితే బిల్లులు అందక పేదలు ఇబ్బందులు పడుతుండడంతో ఇటీవల ఇందిరమ్మ పెండింగ్ బిల్లులపై జిల్లా స్థాయిలో అధికారులు సర్వేలు చేశారు. ఈ సర్వేలో భాగంగా మోతె మండలంలో 18 గ్రామాల్లో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు సర్వే నిర్వహించారు. మండలంలో మొత్తం 353 మందికి బిల్లులు అందలేదని గుర్తించారు.

బిల్లుల చెల్లింపులపై స్పష్టత ఏది..?

అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. కానీ బిల్లులు ఎప్పుడు అందించేది, ఎంత అందించే దానిపై మాత్రం అధికారులు స్పష్టతను ఇవ్వడం లేదు. బీసీలకు రూ.62 వేలు, ఎస్సీలకు రూ.82 వేలు ఎస్టీలకు రూ.103 వేల చొప్పున బిల్లులు అందించాల్సి ఉంది. వీటిల్లో కొన్ని ఇళ్లు బెస్మెంట్, మరికొన్ని సజ్జా లెవల్, ఇంకొన్ని స్లాబ్ వరకు నిర్మాణం అయ్యా యి. అసంపూర్తి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడానికి బిల్లు ఇస్తారో లేదో అధికారులు చెప్పడం లేదు. ఏది ఏమైనా మూడేళ్ల తర్వాత బిల్లులు అందుతుండడంతో ఇళ్ల నిర్మాణం దేవుడెరుగు.. అప్పులైన తీరతాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో గుర్తించిన లబ్ధిదారుల వివరాలు

మోతె	6
రావిపహాడ్	37
లాల్‌తండా	14
సర్వారం	8
కూడలి	19
నామారం	29
అన్నారుగూడెం	13
తుమ్మలపల్లి	15
తుమ్మగూడెం	22
మామిళ్లగూడెం	11
రాంపురంతండా	12
విభళాపురం	17
ఉర్లుగొండ	30
రాఘవాపురం	14
నేరడవాయి	23
బుర్కచర్ల	32
హుస్సేనాబాద్	22
నామవరం	29

తెచ్చిన అప్పు తీరేదెలా...

గూడు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారంటే అప్పుతెచ్చి పనులు మొదలు పెట్టాం. ఒక్క బేస్‌మెంట్ బిల్లు మాత్రమే వచ్చింది. మిగిలిన బిల్లు రాలేదు. అధికారులను ఎన్నిసార్లు అడిగినా బిల్లులు వస్తాయంటున్నారు. కాని రావడంలేదు. తెచ్చిన అప్పుకు వడ్డీ పెరుగుతుంది.

-కోడి సైదులు, రావిపహాడ్

వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నాం ..



ఇందిరమ్మ ఇళ్లు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం మండలాల వారిగా త్రిసభ్య కమిటీ వేసింది. ఈ కమిటీ సభ్యులు గ్రామాల్లోకి వెళ్లి నిర్మించిన ఇళ్లు ఏ దశలో ఉన్నాయో విచారించింది. మండలంలో 353 మందిని గుర్తించారు. ఆ వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే బిల్లులు జమ అవుతాయి.

- రాజేశ్వరి, తహసీల్దార్

న్యూస్ బాక్స్

మరుగు దొడ్లు నిర్మించుకోవాలి



శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ

కోదాడ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని, పరిశుభ్రతను పాటించాలని కోదాడ ఎంపీడీఓ నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి కోరారు. శనివారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్‌కు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇటీవల ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎంపీడీఓను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం పుల్లారెడ్డి, వైస్ సర్పంచ్ మదార్, కార్యదర్శి నర్సింహారావు, బద్దం భద్రారెడ్డి, హెచ్‌ఎం రామూర్తి, వార్డెన్ పట్టాభిరెడ్డి పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు నయం



నడిగూడెం : టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

నడిగూడెం : ఒక్క టీకా రెండు వ్యాధులను నయం చేస్తుందని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.పి.శ్రీలత తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మీజిల్స్, రుబెల్లా టీకాలను విద్యార్థులకు వేసిన అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేందర్, ఉపేందర్, కృష్ణమూర్తి, రేణుక, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీకాలు వేయించాలి

మునగాల : 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సు గల బాలబాలికలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పోరెడ్డి వెంకటపాపిరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని కృష్ణానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 49మంది విద్యార్థులకు తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, టి.నాగేందర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి



థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ : నిస్వార్థంతో అభాగ్యులను అక్కున చేర్చుకున్న మదర్ థెరిస్సా సేవలు మరువలేనివని కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పయిడిమర్రి సత్యబాబు అన్నారు. శనివారం ఆమె జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అదే విధంగా పట్టణంలోని అమ్మ ఆస్పత్రి వద్ద గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రూరల్ సీఐ రవి మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, తెప్పని శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, కుడుముల లక్ష్మీనారాయణ, ఎస్‌కె. బాగ్దాద్, భజాన్, ధనాల వెంగయ్య, సంగిశెట్టి గోపాల్, గంధం యాదగిరి, షమ్మి, పత్తిపాక జనార్దన్, రఫీ, గుడుగుంట్ల సాయి డాక్టర్ శ్రావణ్‌కుమార్, గంధం పాండు, కర్ల కాంతారావు, కర్ల సుందర్‌బాబు, దొంగరి శ్రీను , కొందండపాణి, చారి తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' బిల్లులు చెల్లించాలి

మునగాల : నాలుగేళ్ల క్రితం నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు నేటి వరకు రాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని జెడ్పీటీసీ సభ్యుడు కోలు ఉపేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పటికీ నేటి వరకు అతీగతీ లేదని వాపోయారు.

లోకల్ వాయిస్

ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలి



మోతె : హరితహారంలో రోడ్ల వెంట శ్మశాన వాటికలు, బీడు భూముల్లో నాటిన మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టలేదు. దీంతో ఆ ప్రాంతాల్లోని మొక్కలను మేకలు, పశువులు తింటున్నాయి. అధికారులు స్పందించి మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేయాలి.

-కోడి సైదులు, రావిపహాడ్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



న్యూస్‌బాక్స్

సమరయోధుడు భాస్కర్‌రావు మృతి



కోదాడ : స్వాతంత్య్ర సమరయోధుడు కొల్లు భాస్కరరావు (92) శనివారం కోదాడలో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నడిగూడెం మండలం తెల్లబెల్లికి చెందిన ఆయన కోదాడలో స్థిరపడ్డారు. కోదాడ పబ్లిక్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు మేకల వెంకట్రావ్‌కు ఆయన మామగారు. భాస్కర్‌రావు మృతికి నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పాండురంగారావు, తుమ్మలపల్లి భాస్కర్, వల్లూరి రామిరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, కొల్లు భుజంగరావు, రావెళ్ల సీతరామయ్య, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

లచ్చయ్య ఆశయసాధనకు కృషిచేయాలి

మునగాల : గణపవరానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు సూరేపల్లి లచ్చయ్య (90) మృతి పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయసాధనకు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. శనివారం లచ్చయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మోత్కూరి శరభయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, సొంపంగు జానయ్య, బుర్రి బాబు, సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

‘దాత పేరును యథావిధిగా ఉంచాలి’

మునగాల : మండలంలోని కలకోవ జెడ్పీ ఉన్నత పాఠశాల గోడలపై మాజీ సర్పంచ్ మండవ కోటయ్య పేరును యథావిధిగా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన టీఎస్ జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి దొంగరి సందీప్ వర్మ కోరారు. శనివారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి చెందిన కొందరు రాజకీయ దురుద్దేశ్యంతోనే ఈ విషయంపై రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్‌గా పనిచేస్తున్న సమయంలో మృతిచెందిన మండవ కోటయ్య పేరును పాఠశాల గోడలపై రాయడం జరిగిందన్నారు. దీనికి అప్పటి విద్యాశాఖ అధికారి, స్థానిక ప్రధానోపాధ్యాయుడు అంగీకారంతోనే రాశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బుర్రి విజయ్, దొంగిరి పృధ్వీ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి

మునగాల : మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలను మునగాలలోనే ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తాడువాయి శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో పాఠశాలను ఏర్పాటు చేస్తే అనువుగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట బీజేపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తన్నీరు నారాయణలున్నారు.

కొలువుదీరిన గణేశుడు



కోదాడ : పట్టణంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం



కోదాడ : పూజలు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ అనిత

- వాడవాడలా పూజలందుకున్న ఏకదంతుడు
- పాల్గొన్న అధికారులు. ప్రజాప్రతినిధులు

కోదాడ /చిలుకూరు /మునగాల/ నడిగూడెం :

పట్టణంలో బొజ్జ గణపయ్యలు కొలువుతీరారు. వినాయక చవితిని పురస్కరించుకొని భక్తులు శుక్రవారం బొజ్జగణపయ్యలు ఊరేగింపుగా తీసుకెళ్లి మండపాలలో ప్రతిష్టించారు. కోదాడ మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత, మార్కెట్ చైర్మన్ కె. శశీధర్‌రెడ్డి, డీసీసీబి చైర్మన్ పాండురంగారావు, టీడీపి రాష్ట్ర కార్యదర్శి బొల్లం మల్లయ్యయాదవ్, కోదాడ డీఎస్పీ రమణారెడ్డి, పట్టణ సీఐ రజితారెడ్డిలు వివిధ మండపాల వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీమన్నారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి డీఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో 20కి పైగ పెద్ద మండపాలతో గణనాధులను ప్రతిష్టించారు. మరో 50 వరకు చిన్న గణనాధులను ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు

పట్టణంలోని రామూర్మినగర్‌లో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి మార్కెట్ చైర్మన్ కె. శశిధర్‌రెడ్డి, పట్టణ సీఐ రజితారెడ్డిలు పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గార్లపాటి వీరారెడ్డి, యాదారమేష్, కుక్కడపు బాబు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. మునగాల మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం వద్ద స్థానిక ఎస్‌ఐ గడ్డం నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మునగాల : పూజలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ గణేష్



కోదాడ : పూజలు నిర్వహిస్తున్న శశిధర్‌రెడ్డి, సీఐ రజితారెడ్డి



చిలుకూరు : దూద్యాతండాలో ..



నడిగూడెం : తెల్లబెల్లిలో..

వికలాంగుల సమస్యలపై పోరాడాలి

మోతె : వికలాంగుల సమస్యల సాధనకు ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జెండావిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంకనాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వెంకన్న, భద్రమ్మ, నర్సయ్య, రాంబాబు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనుల పరిశీలన



చిలుకూరు : మండల కేంద్రంలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణ పనులను శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంత రెడ్డి శశిధర్‌రెడ్డి పరిశీలించారు.ఆయన వెంట ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్ర బాబు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

చిలుకూరు : గణేషుని నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ సుధీర్ కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని బేతవోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉత్సవ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ తాళ్లూరి పద్మ, పలువురు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

Zone Guide

పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడిగా చంద్రారెడ్డి



మోతె : మండలం కేంద్రంలో శనివారం పీఆర్‌టీయూ–టీఎస్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా బండారు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాలాజీనాయక్, కార్యదర్శిగా శ్రీధర్, ఉపాధ్యక్షుడుగా సీహెచ్.శ్రీనివాసరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.శిరీష, మహిళా కార్యదర్శిగా కె. రవికళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకోటయ్య, నరేష్, పురుషోత్తంరెడ్డి వ్యవహరించారు. జిల్లా నాయకులు ఊట్కూరి వెంకట్‌రెడ్డి, ఎల్క శ్రీనివాసరెడ్డి, ఎం వెంకటరెడ్డి, విజయకుమార్, పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

నడిగూడెం : నల్లగొండలో ఈ నెల 28న సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి చేకూరి శివ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపికకు ఈ నెల 28వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పనిచేసిన వారికే గుర్తింపు



మోతె : విధుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేసిన వారికే గుర్తింపు లభిస్తోందని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసి పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా కలెక్టరేట్‌కు వెళ్లిన గోపికి పూలమాలలు వేసి ,శాలువాలు కప్పి సత్కరించారు.

ఇంటర్వ్యూ



పేరు : కె.గోపాల్‌రావు

అంశం : ప్రత్యేక తరగతులు

హోదా : ఎంఈఓ, మోతె



మోతె :

ప్రశ్న : మండలంలో పదో తరగతి విద్యార్థులు ఎంత మంది ఉన్నారు?

జవాబు : మండలంలో ఏడు జెడ్పీహెచ్‌ఎస్‌ల్లో బాలురు 185 మంది, బాలికలు 149 మంది ఉన్నారు. మొత్తం 334 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యాసిస్తున్నారు.

ప్రశ్న : పదో తరగతి విద్యార్థులకు ఎప్పటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ?

జవాబు : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులకు ఆగస్టు ఫస్ట్ తారీకు నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఉదయం గంట, సాయంత్రం మరో గంట ఇలా రోజుకు రెండు గంటలు స్పెషల్ క్లాస్‌లు బోధిస్తున్నాం.

ప్రశ్న : గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణతా శాతం పెంచడానికి ఎలాంటి చర్యలు చేపడుతారు?

జవాబు : గత సంవత్సరం 67 శాతం ఉత్తీర్ణత సాదించారు. ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఆగస్టు నుంచే పదో తరగతికి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించాం. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో ప్రత్యేకంగా బోధిస్తున్నాం.

ప్రశ్న : ఖాళీగా ఉన్న విద్యావలంటీర్ల పోస్టులను ఎప్పటికి వరకు నియమిస్తారు ?

జవాబు : మండలంలోని అన్ని పాఠశాలల్లో సబ్జెక్టుల వారిగా ఖాళీగా ఉన్న విద్యావలంటీర్ల పోస్టులు భర్తీ చేశాం.

ఫోటో పంపిన వారు : కె.కిరణ్, తిరుమలగిరి



తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాల వెనుకభాగంలో చెత్తకుండి ఉండడంతో ప్రతిరోజు పవందులువచ్చి అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ వారు స్పందించి చెత్త కుండిని మార్చాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

పెసర పంటకు వర్షం దెబ్బ

- పంటచేతికందే సమయంలో ముసురు
- ఆందోళనలో రైతన్న



శాంతినగర్ వద్ద వర్షానికి పూర్తిగా దెబ్బతిన్న పెసర పంట



పసునూర్ వద్ద దెబ్బతిన్న పెసర పంట

నాగారం : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పెసర పంట తీరా చేతికొచ్చే సమయంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు(ముసురు) పూర్తిగా దెబ్బతిని రైతన్నకు నష్టాలు మిగిల్చింది. ఈ ఏడాది ఖరీఫ్‌సీజన్‌లో ముందుగానే తొలకరి వర్షాలు కురియడంతో రైతులు పెసర పంటను మండలంలో సుమారు 992 హెక్టార్లలో సాగుచేశారు. మొదట్లో పెసర పంట ఏపుగా పెరిగినా పూత దశలో ఉన్నప్పుడు ఎండలు తీవ్రంగా ఉండడంతో వేడిమికి 60శాతానికిపైగా పెసర పూత రాలిపోయింది. పూతదశలో సమయానికి వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. పెసరపంట ఎకరాకు సుమారు 4 క్వింటాల వరకు దిగుబడి రావల్సి ఉండగా వర్షం దెబ్బకు కేవలం 2 క్వింటాల వరకు కూడా దిగుబడి రాలేదు. రైతులు వచ్చిన పంటనైన నూర్పిడి చేద్దామనుకున్న సమయంలో వరుసగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురుతో పెసర్లు నల్లబడి చేనులోనే గింజలు మొలకెత్తుతున్నాయి. ప్రస్తుతం పెసరపంటకు మార్కెట్‌లో క్వింటాకు రూ.4,000 నుంచి రూ.5,000 ధర పలుకుతుండడంతో ఈసారి పెసరపంట లాభాలు తెచ్చిపెడుతుందని ఆశించిన రైతన్న ఆశలు అడియాశలయ్యాయి. ఈ ముసురు పత్తిచేళ్లకు కొంత వరకు మేలు చేసినా... పెసర రైతులకు మాత్రం తీరని నష్టం మిగిల్చింది.

ప్రభుత్వం ఆదుకోవాలి



ఈ ఏడాది పెసర పంట ఆశజనకంగా ఉంటుందని ఆశించి నాకున్న 4 ఎకరాల్లో సాగుచేశాను. పంట చేతికొచ్చే సమయంలో వరుసగా మూడు వర్షాలు కురియడంతో పంట పూర్తిగా దెబ్బంది. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- ఎస్‌కె. హుస్సేన్, రైతు, శాంతినగర్

న్యూస్ బాక్స్

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ



నాగారం : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

అర్వపల్లి : మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని తహసీల్దార్ పులి సైదులు అన్నారు. అర్వపల్లితో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వం తరపున మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ ,పున్న జగన్నాథం, పులిచెర్ల కృష్ణమూర్తి ,బందెల అర్వపల్లి, లింగంపల్లి జగన్నాథం, సీహెచ్ విద్యాసాగర్, కోటమర్తి మలయ్య, వీఆర్‌వోలు బోళ్ల సోమయ్య, దస్తగిరి, నాయకులు బి ప్రభాకర్, దావుల లింగయ్య, ఎం రాజలింగం, కె నాగరాజు, వీఆర్ఏలు సీహెచ్ వీరయ్య, ఎన్ విజయ్, ఎన్ వీరేష్ పాల్గొన్నారు.

నాగారం : మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని ప్రధానోపాధ్యాయుడు మూషం మురళీ అన్నారు. శనివారం మండల పరిధిలోని పసునూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మట్టివిగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రాంబాబు, సౌజన్య, ముంతాజ్‌బాను, ప్రవీణ్, వీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



తిరుమలగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

తుంగతుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సోంబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎమ్మార్సీలో సెప్టెంబర్–1ని పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు దేవరాజు, నరేష్, జగన్, సత్యం, రమేష్, లింగయ్య, సూర్యప్రకాశ్, విప్లవ్, రాఘవులు, కృష్ణవేణి, భగత్, మంజూల, లక్ష్మి, కర్ణాకర్ పాల్గొన్నారు.

నూతనకల్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు లింగమూర్తి, సైదానాయక్, ప్రభాకర్, జయమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ నేతలు కోరారు. శనివారం అనంతారం మోడల్ పాఠశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు సీహెచ్.సోమయ్య, జానయ్య, సోమయ్య, బాలరాజు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలుగా మార్చుతాం

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 500 జనాభా దాటిన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుతామని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి ఈదుల పర్రె తండాలో జరిగిన తీజ్‌పండుగలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మినేని సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నర్సయ్య, శంకర్, శోభన్‌బాబు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



నాగారం : ఉద్యోగులకు భద్రత లేకుండా ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. సీపీఎస్ విధానంతో ఉద్యోగుల పెన్షన్‌కు భద్రత ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి.

రెడ్డబోయిన సైదులు, పసునూర్

మరమ్మతులు చేయించాలి



నాగారం : వర్ధమానుకోట నుంచి మాచిరెడ్డిపల్లికి వెళ్లే దారి గ్రామ శివారు వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. రోడ్డుపక్కన ఉన్న డ్రైనేజీ పూడిపోవడంతో వర్షపు, మురుగునీరు రోడ్డుపైకి చేరి రోడ్డుపూర్తిగా దెబ్బతిని గుంతమయంగా మారింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలి.

- బుర్ర శంకర్, వర్ధమానుకోట

మహాసభను జయప్రదం చేయాలి



అర్వపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముకుందారెడ్డి, ఎంపీడీఓ శిరీష

అర్వపల్లి : సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర స్థాయి ప్రథమ మహాసభ సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్‌లో జరుగుతుందని వికాస సమితి జిల్లా కన్వీనర్ గుంతకండ్ల ముకుందారెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ శిరీష, ఈఓపీఆర్‌డీ యాదయ్యలతో కలిసి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిజిల్లా కేంద్రంలో సమాచార హక్కుచట్టంపై అవగాహన, శిక్షణకై కౌన్సెలింగ్ కేంద్రం నిరంతరంగా నడిచేలా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల వివరాలు, పనుల వివరాలను నెలవారీగా నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కొనిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్లు రెడ్డిమళ్ల యాదగిరి, బొమ్మగాని యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ విజయకుమారి, నాగరాజు, ఎం. రాజశేఖర్‌రెడ్డి, సైదులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నాగారం : ఈనెల 28న నల్లగొండలో జరిగే సమాచార హక్కు వికాస సమితీ రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని సమాచార వికాస సమితీ జిల్లా కన్వీనర్ గుంటకండ్ల ముకుందారెడ్డి కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు వికాస సమితీ రాష్ట్రమహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీ శ్రీకాంత్, సమాచార వికాస సమితీ నియోజకవర్గ కన్వీనర్ కొనిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ యాదగిరి పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



న్యూస్ బాక్స్

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

నూతనకల్ : 2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే వ్యక్తిగత రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎండీ అబ్బాస్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 29న ఎస్‌బీహెచ్ పరిధిలోని తాళ్లసింగారం, నూతనకల్, 30న ఆంధ్రాబ్యాంకు పరిధిలోని గోరెంట్ల, చిల్పకుంట్ల, వెంకెపల్లి, పోలుమళ్ల, చందుపట్ల, బిక్కుమళ్ల, పెద నెమిల, దిర్శనపల్లి, 31న గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో మద్దిరాల, మిర్యాల, లింగంపల్లి, మాచనపెల్లి, కొత్తపల్లి, ముకుందాపురం, మామిళ్లమడవ, చిన నెమిల గ్రామాల లబ్ధిదారులకు నిర్వహించే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవిస్తే అనేక ప్రోత్సాహకాలు

అర్వపల్లి : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించే మహిళలకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తుందని ఎంపీపీ దావుల మనీషా అన్నారు. శనివారం రామన్నగూడెం గ్రామానికి చెందిన ముడావత్ సుష్మ పీహెచ్‌సీలో ప్రసవించడంతో ఆమెకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి టి. మోహన్, దావుల వీరప్రసాద్, సర్పంచ్ జీడి వీరస్వామి, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సిబ్బంది వెంకటరావమ్మ, కె. వీరయ్య, సరస్వతి, విజయశాంతి, మాధవి, మదగాని మహేష్, లొడంగి లింగరాజు, పి. యుగేందర్ పాల్గొన్నారు.

చెక్కుల అందజేత

నాగారం : సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కల్లెట్లపల్లి ఎల్లమ్మఉప్పలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామానికి చెందిన డి. పంచాక్షరి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.33,500ల చెక్కును కుటుంబ సభ్యుడైన రఘునందన్‌కు అందజేశారు. కార్యక్రమంలో చిలుకూరి చిరంజీవి, అనిల్, వీరయ్య, శేఖర్ పాల్గొన్నారు.

అడివెంలలో ఇల్లు దగ్ధం

అర్వపల్లి : మండలంలోని అడివెంల గ్రామంలో శనివారం ఓ ఇల్లు దగ్ధమై రూ. 50వేల ఆస్థినష్టం జరిగింది. గ్రామానికి చెందిన ఉడుగు ఉప్పలయ్య కుటుంబీకులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు పొలం వద్దకు వెళ్లారు. అయితే ప్రమాదశాత్తు మంటలు లేచి రేకుల ఇల్లు, ఇంట్లోని సామగ్రి కాలిపోయాయి. ఈ ప్రమాదంలో రూ. 50వేల ఆస్తినష్టం సంభవించిందని బాధితుడు ఉప్పలయ్య విలపిస్తూ చెప్పారు. సంఘటన స్థలాన్ని ఆర్‌ఐలు సంద శ్రీరాములు, కర్ణాకర్, సర్పంచ్ మడ్డి పద్మ, బొర్ర శైలేందర్, శతకొటి వెంకన్న, కోటేశ్వర్‌రావులు పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోసం నివేదికను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు ఆర్‌ఐలు తెలిపారు.

నవరాత్రోత్సవాలు ప్రారంభం

నియోజకవర్గవ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో గణనాథుని ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

– తిరుమలగిరి/తుంగతుర్తి/అర్వపల్లి/నాగారం/నూతనకల్/మద్దిరాల





తిరుమలగిరి : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్, నాగారంలో పూజలు చేస్తున్న భక్తులు, అర్వపల్లిలోని మెయిన్ రోడ్డులో..



తుంగతుర్తిలో..



నూతనకల్ : మాచనపెల్లిలో..



అర్వపల్లి : కొమరంభీం యూత్ ఆధ్వర్యంలో...

పోస్టాఫీస్‌ను తరలించడం హేయమైన చర్య

నాగారం : ఫణిగిరిలో ఉన్న పోస్టాఫీస్‌ను నాగారం మండల కేంద్రానికి తరలించడం సమంజసం కాదని కాంగ్రెస్‌పార్టీ మండల నాయకుడు నాతి వీరమల్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఫణిగిరిలో జనగాం-సూర్యాపేట ప్రధాన రహదారి వెంట గ్రామపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు సత్తయ్య, గ్రామపరిరక్షణ సమితీ సభ్యులు ఎర్ర రాంబాబు, కె.బాలు, శ్రావణ్, బాలరాజు, యాకూబ్, సోమయ్య, చింటూ, భానుప్రసాద్, శ్రీకాంత్, పవణ్, వెంకటేశ్, కల్యాణ్ పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : భూ రికార్డులను నూతనంగా రూపొందించడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎన్. అరుణజ్యోతి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూ సంబంధ సమస్యల పరిష్కారంతో పాటు నూతన భూ రికార్డులను ఏర్పర్చడం కోసం ఈ నెల 29 నుంచి 31వరకు నూతనకల్, చిల్పకుంట్ల, ఎర్రపహాడ్, సెప్టెంబర్ 1, 2న బిక్కుమళ్ల, దిర్శనపల్లి, తాళ్లసింగారం, 3 నుంచి 6వరకు పెద నెమిల, లింగంపల్లి, గుండ్లసింగారం, యడవెల్లి, 7న మాచనపెల్లి, మిర్యాల, వెంకెపల్లి గ్రామాల్లో నిర్వహించే సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

అర్వపల్లి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ కోరారు. మండలంలోని అర్వపల్లి , జాజిరెడ్డిగూడెం, లోయపల్లి , తిమ్మాపురం, సీతారాంపురం తదితర గ్రామాలకు స్వచ్ఛందంగా గణేష్ విగ్రహాలను కొని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని మానసిక ప్రశాంతత పొందడానికి గణేష్ నవరాత్రి ఉత్సవాలకు రూ.2 లక్షలతో విగ్రహాలను కొనిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అరిగె నాగరాజు, కె మల్లేష్ , అంజి, నవీన్, శ్రీను, వెంకన్న, హరీష్, సాయి, భార్గవ్, సైదులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ తట్టు, రుబెల్లా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డాక్టర్ కృష్ణనాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తుంగతుర్తి, అన్నారం, కొత్తగూడెం, సంగెం, వెంపటి, గొట్టిపర్తి గ్రామాల్లోని పాఠశాలల్లో నిర్వహించిన ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో వెద్యసిబ్బంది సముద్రాల సూరి, నర్సయ్య, వినోద, సోమయ్య, చారి, జానమ్మ, భారతి, రూప, దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిక

తుంగతుర్తి : టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ తొట్ల మిన్నమ్మ నల్లగొండలోని ఎమ్మెల్యే నివాసం వద్ద పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల శ్రీనివాస్, నల్లు రాంచంద్రారెడ్డి, తొట్ల వెంకన్న, గుండగాని రాములుగౌడ్ పాల్గొన్నారు.

Zone Guide

టీజేఎస్‌ఎఫ్ మండల కన్వీనర్‌గా వేల్పుల నాగరాజు

మద్దిరాల : మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్(టీజేఎస్‌ఎఫ్)కన్వీనర్ ఎన్నికను శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ గఫార్‌ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల్పుల నాగరాజును మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడిగా హకీం



ఎం.ఎ. హకీం

తిరుమలగిరి : తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఎం.ఎ. హకీం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సి.సంజీవకుమార్, కోశాధికారిగా లింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ముత్తయ్య, యాదగిరి, శిల్పిక, సహఅధ్యక్షులుగా మల్లయ్య, వెంకట్‌రెడ్డి, కార్యదర్శులుగా శైలజ, సోమయ్య, భాస్కర్, శ్రీహరి ఎన్నికయ్యారు.

విశ్వ బ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో శనివారం విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు కట్కోజు నాగరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా చిట్టినోజు జగదీష్‌చారి, ఉపాధ్యక్షుడిగా దురుసోజు అనిలాచారి, ప్రధాన కార్యదర్శిగా పులోజు వెంకటాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తేలుకుంటా అంజయ్య, ముడుపు సతీష్, మారోజు శేఖరాచారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అన్నారం, కేశవాపురం గ్రామాల్లో నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈఈ పార్వతీశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధిక దిగుబడులు సాధించాలి

తుంగతుర్తి : రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని ఏఓ బాలకృష్ణ అన్నారు. శనివారం గానుగుబండలో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజనలో భాగంగా గానుగుబండ గ్రామం ఎంపికైందని తెలిపారు. గ్రామం నుంచి కంది పంట సాగుచేసిన 20 మంది రైతులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల లింగయ్య, ఏఈఓ మనోహర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పి.గణేష్

పత్తి పంట సంరక్షణ చర్యలు

ఏఓ, అర్వపల్లి

అర్వపల్లి :

ప్రశ్న : పత్తిలో ప్రస్తుతం గులాబి రంగు పురుగు ఆశిస్తున్నందున దీనిని గుర్తించడం ఎలా?

జవాబు : లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 6నుంచి 8వరకు పెట్టాలి. ప్రతి రోజు సాయంత్రం ఎన్ని తల్లి పురుగులు ఒక్కొక్క బుట్టలో పడుతున్నాయో గుర్తించాలి. ఒక బుట్టలో 8 తల్లి పురుగులు పడితే వాటి ఉధృతి బాగా ఉన్నట్లు గుర్తించి అవి గుడ్లు పెడుతున్నట్లు గమనించాలి.

ప్రశ్న : గుడ్లను నాశనం ఎలా చేయాలి?

జవాబు : నివారణ కోసం లార్విన్, ప్రాసినోఫాస్, క్లోరోఫైరిపాస్, వేపనూనెలను పిచికారీ చేసి గుడ్లను నాశనం చేయవచ్చు.

ప్రశ్న : గులాబి రంగు పురుగుతో ఏమి నష్టం?

జవాబు : పత్తి నలుపు రంగులోకి వస్తోంది.

ప్రశ్న : మండలంలో ఈ ప్రభావం ఉందా?

జవాబు : మండలంలో ఈ ప్రభవం ఎక్కడా లేదు.

ప్రశ్న : వర్షాలకు పత్తి పంటలో నీరు నిలిస్తే ఏం చేయాలి?

జవాబు : చిన్న కాల్వలు చేసి నీటిని బయటకు పంపాలి.

వార్డు సభ్యుల ధర్నా

తిరుమలగిరి : మండల కేంద్రంలో జరుగుతున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయినేజీల నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదని వార్డు సభ్యులు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణకు వాడుతున్న ట్రాక్టర్‌కు ప్రత్యేకంగా డ్రైవర్‌ను కేటాయించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని వినియోగించవద్దన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల శ్రీను, వార్డు సభ్యులు సంకెపల్లి నరోత్తమ్ రెడ్డి, కందుకూరి సాయిలు, రామ్మూర్తి గౌడ్, రమేష్, ఉమా మహేశ్వరి, రాజేశ్వరి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న వార్డు సభ్యులు